ఉగ్ర ఆపరేషన్‌లో సాహసం 'టైసన్‌కు' గుర్తింపు



2


# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - ఆదివారం 16 ఆగష్టు 2026 | సంపుటి: 10 | సంచిక: 222 | పేజీలు:12 | వెల రూ.5


రేపే శబరిమల ఆలయ పునఃప్రారంభం



2

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA



# నాకు ఫేవర్ చేయండి

## ఒక గంట సమయం ఇవ్వండి..

'పెద్ద పెద్ద కలలు కనండి' • 'దిమాగీ నక్సల్స్'తో ప్రమాదం పొంచివుంది • ఎర్రకోట వేదికగా ప్రధాని మోడీ

**ఢిల్లీ, ఆగష్టు 15:** ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ యువత లక్ష్యంగా పలు కార్యక్రమాలను ప్రకటించారు. కోటి మంది యువతకు ఏఐ (అఐ) నైపుణ్యాలలో శిక్షణ ఇస్తామని, పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడమే.. ఉచిత కోచింగ్ కార్యక్రమ లక్ష్యమని చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యవత చురుగ్గా పాల్గొనాలని మోడీ పిలుపునిచ్చారు.

''నేను యువతను ఒక ఫేవర్ చేయాలని అడుగుతున్నాను. ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆ మాత్రం సమయం దేశాన్ని ఎలా బలోపేతం చేస్తుందా..? అని యువత ఆలోచిస్తూ ఉండొచ్చు. వారి భాగస్వామ్యంతో ప్రతి ఇంట్లో జనాభా గణనకు ఒక అనుకూల వాతావరణం ఏర్పడేందుకు అవకాశం ఉంటుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో ప్రజలు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి. దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం'' అని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

**'పెద్ద పెద్ద కలలు కనండి'**

నూట నలభై కోట్ల మంది భారతీయుల సంకల్ప బలం, శక్తి సామర్థ్యాలతో 2047 నాటికి 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారతదేశం) సాధించాలనే బృహత్ లక్ష్యంతో దేశం ముందుకు వెళుతోంది. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశం.. అభివృద్ధి చెందిన దేశంగా మారుతుండటం ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తోంది, భారత్ పట్ల ప్రపంచం చూసే చూపు పూర్తిగా మారిపోయింది. మనం పెద్దపెద్ద కలలు కనాలి. ఆ కలలను సాకారం చేసుకోవాలి. పెద్ద కలలు కంటేనే మన ఆలోచనా ధోరణి, విజన్ మెరుగుపడుతుంది, అని మోడీ అన్నారు. ప్రధాని 'దిమాగీ నక్సల్స్' గురించి మాట్లాడుతూ వారిని దేశానికి కొత్త శత్రువులుగా అభివర్ణించారు.

''సంవత్సరాలుగా మావోయిస్టు భావజాలం ఉన్న వ్యక్తులు దేశంలో బలంగా పాతుకుపోయారు. అడవుల్లోని సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించి, ఆ సంక్షోభం నుంచి దేశాన్ని విముక్తి చేయడంలో ప్రభుత్వం విజయం సాధించింది. సాయుధ నక్సల్స్ కనుమరుగైనా.. 'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారు. వారు ఒక అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలి'' అని సూచించారు.

తయారీ, వ్యవసాయం, సాంకేతికత, మౌలిక సదుపాయాలు, రక్షణ రంగం, గ్రీన్ అండ్ బ్లూ ఎకానమీ, ఇండియాస్ సాఫ్ట్

...మిగతా 2లో





# నీటి విషయంలో రాజీ పడం

## రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది

- విద్య, వైద్యం మా తొలి ప్రాధాన్యం
- వృద్ధ తల్లిదండ్రులకోసం చట్టం చేసిన తొలి రాష్ట్రం
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో సీఎం రేంవత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగష్టు 15:** తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాజీ పడేది లేదని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల కళ్లలో ఆనందం చూస్తామని ముఖ్యమంత్రి రేంవత్‌రెడ్డి అన్నారు. 'కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటా సాధించే విషయంలో రాజీపడేది లేదు. తుమ్మడిహెట్టి నుంచి పాలమూరు వరకు పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యక్రమంలో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు. గోల్కొండ కోటలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడకలకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరై జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 'రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అని మా ప్రభుత్వం గట్టిగా నమ్ముతుంది. రైతుల కష్టాలు తీర్చి వ్యవసాయాన్ని పండగ చేయాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యత నిచ్చింది,' అని సీఎం పేర్కొన్నారు. ప్రస్తుతం వరి సాగు విస్తీర్ణం, దిగుబడి రెండింటిలోనూ తెలంగాణ రాష్ట్రం పంజాబ్ను అధిగమించి దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. విద్య, వైద్యం.. ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య

...మిగతా 2లో

ఇన్‌స్టాగ్రామ్ ఆపడం...

## మా గొంతునొక్కడమే

'స్కూల్ లీక్ కరో' ప్రారంభం

కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే



**హింగోలి, ఆగష్టు 15:** కాక్రోచ్ జనతా పార్టీ అధికారిక ఇన్స్టాగ్రామ్ ఖాతా శనివారం ఉదయం కొద్దిసేపు నిలిచిపోయింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున తమ గొంతును అణచివేసే ప్రయత్నం జరిగిందని ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆరోపించారు. ఉదయం 6.16 గంటలకు ఖాతా తొలగించారని ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు. 6.45 గంటలకు ఖాతాను పునరుద్ధరించినట్లు మరో పోస్టులో తెలిపారు. ఇలాంటి చర్యలకు

...మిగతా 2లో

# ఆరునెల్లకొకసారి ఉద్యోగాల భర్తీ




## బీజేపీ, బీఆర్ఎస్ దొందూ దొందే

- ఇక ఇందిరమ్మ ఇండ్లులేని ఊరు ఉండదు
- కాంగ్రెస్ హయాంలోనే రైతు రాజయ్యాడు..
- మహిళలకు ఈసారి చిలకపచ్చ చీరలు
- ఎవరి ప్రలోభాలకు గురికావొద్దు..
- నిరుద్యోగులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచన

**సంగారెడ్డి, ఆగష్టు 15:** ప్రతి ఆరునెల్లకొకసారి ఉద్యోగాలను భర్తీచేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరుద్యోగ యువతకు భరోసా ఇచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒకే నాణేనికి బొమ్మా బొరుసుల్లాంటివని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ఏనాడైనా పేదలకు సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన చేశాయా? అని ప్రశ్నించారు. సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ''రేషన్ కార్డు అనేది కేవలం బియ్యం తెచ్చిపెట్టే సాధనం మాత్రమే కాదు.. ఇది ప్రజల ఆత్మగౌరవం. ఎక్కడికి వెళ్లినా ఆకలి తీర్చే కార్డు. రేషన్ అనే వ్యవస్థను ప్రారంభించిందే కాంగ్రెస్ పార్టీ. ఇందిరా గాంధీని ఆదర్శంగా

...మిగతా 2లో



## వెయ్యి కోట్లు ఇచ్చినా అలాంటి నేత దొరకరు..

జగ్గారెడ్డిపై సీఎం రేవంత్ ప్రశంసలు 2

రేపు మూడు జిల్లాల్లో

## సీఎం పర్యటన

**హైదరాబాద్, ఆగష్టు 15:** ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డి ఆదివారం కామారెడ్డి, ములుగు, హనుమకొండ జిల్లాల్లో పర్యటించనున్నారు. ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి కామారెడ్డి జిల్లా

...మిగతా 2లో

ఇంటర్వ్యూల్లోనే

## 90% అవినీతి

రామ్‌దేవ్ బాబా వ్యాఖ్యలు



**హరిద్వార్, ఆగష్టు 15:** విద్యార్థుల నిరసనలు, ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియపై యోగా గురువు రామ్‌దేవ్ బాబా సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా పెరుగుతోన్న నిరసనలు, గందరగోళం విద్య, ఉపాధి వ్యవస్థల్లో ఉన్న తీవ్రమైన లోపాలను సూచిస్తున్నాయన్నారు. శనివారం హరిద్వార్‌లోని పతంజలి యోగపీఠంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా రామ్‌దేవ్ మాట్లాడారు. ''పాఠశాలలు, కళాశాలల్లో

...మిగతా 2లో

## సందడిగా ఎట్ హోం

హాజరైన హైకోర్టు సీజే ఏకే సింగ్, సీఎం రేవంత్, మంత్రులు

గైర్హాజరైన బీఆర్ఎస్ నేతలు 2

యుద్ధ నౌకలతో హర్మూజ్‌ను

## స్వాధీనం చేసుకోలేరు

ట్రంప్‌నకు ఇరాన్ కౌంటర్



**టెహ్రాన్, ఆగష్టు 15:** హర్మూజ్ జలసంధిపై పూర్తి నియంత్రణ అమెరికాదేనని ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ ఖండించింది. జలసంధి ఎప్పటికీ తమ నియంత్రణలోనే ఉంటుందని.. దానిని ఎవరూ ఆక్రమించుకోలేరని పేర్కొంది. హర్మూజ్‌ను మూసి ఉంచాలా? తెరవాలా? అనేది తమ నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ తెలిపారు. యుద్ధ నౌకల మోహరింపు ద్వారా జలసంధిని స్వాధీనం చేసుకోలేరని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. అగ్రరాజ్యం తన భ్రమలను విడిచిపెట్టి.. ఓటమిని అంగీకరించే వరకు హర్మూజ్‌ను ఇరాన్ దిగ్బంధనాన్ని అమలు చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. తాము బెదిరింపులకు భయపడబోమని.. సైనిక ప్రదర్శనలకు

...మిగతా 2లో

ఇండోనేసియాలో

## భారీ భూకంపం

సునామీ హెచ్చరికలు జారీ



**జకార్తా, ఆగష్టు 15:** ఇండోనేసియాలో శనివారం తెల్లవారుజామున భారీ భూకంపం సంభవించింది. ఫ్లోరెస్ ద్వీపంలో భూమి కంపించినట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే, ఇండోనేసియా అధికార వర్గాలు వెల్లడించాయి. భూకంప తీవ్రత రిక్టరు స్కేలుపై 7.7గా

...మిగతా 2లో

భారత్-అమెరికా సంబంధాలు

## మరింత బలోపేతం

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో



**వాషింగ్టన్, ఆగష్టు 15:** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో శుభాకాంక్షలు తెలిపారు. భారత్-అమెరికా సంబంధాలు మునుపెన్నడూ లేనంత బలంగా ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యమే ఇందుకు కారణమని చెప్పారు. రక్షణ, ఇంధన భద్రత, కీలక ఖనిజాలు, కృత్రిమ మేధ, అంతరిక్షం, వాణిజ్య రంగాల్లో ఇరు దేశాల సహకారం మరింత విస్తరిస్తోందని తెలిపారు.భారత్, అమెరికా ప్రజల మధ్య ఉన్న స్నేహం ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాదిగా నిలుస్తోందని రూబియో పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం కేవలం రెండు దేశాల ప్రయోజనాలకే పరిమితం కాదని, అంతకు మించి విస్తరించి ఉందని స్పష్టం చేశారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఢిల్లీతో పరస్పర సహకారానికి వాషింగ్టన్ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. భవిష్యత్తులోనూ భారత్‌తో కలిసి పనిచేసేందుకు అమెరికా ఎదురుచూస్తోందని తెలిపారు. ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ భారత్‌కు,

...మిగతా 2లో

# నాకు ఫేవర్ చేయండి

(మొదటి పేజీ తరువాయి)

పవర్ కోసం 'సప్తధార' రోడ్‌మ్యాప్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు.

**మహిళా బిల్లు ప్రస్తావన..**

మహిళా కోటా బిల్లుపై ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో తన ప్రసంగంలో దాని ప్రస్తావన తీసుకువచ్చారు. ప్రతిపక్షాలు విభేదాలను పక్కనపెట్టి.. పార్లమెంట్, శాసనసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించేందుకు సహకరించాలని కోరారు.

ఒకప్పుడు ఆర్థిక వ్యవస్థ పరంగా 'ఫ్రజైల్ ఫైవ్' జాబితాలో నిలిచిన భారతదేశం.. ఇప్పుడు కేవలం 12 ఏళ్ల వ్యవధిలోనే ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో ఆశించిన వేగంతో ప్రగతి సాధ్యపడకపోయినా, నేడు మాత్రం దేశం ఊహించని వేగంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోంది, అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.మోదీ సప్తధార ప్లాన్..

భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట నుంచి కీలక ప్రకటన చేశారు. దేశ భవిష్యత్తును మార్చే దిశగా 'సప్తధార' పేరిట సరికొత్త సంస్కరణల ఫ్రేమ్‌వర్క్‌ను ప్రధాని ఆవిష్కరించారు. ప్రపంచం భవిష్యత్ సాంకేతికతలతో దూసుకుపోతున్న తరుణంలో



ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, డేటా సెంటర్ల ప్రాముఖ్యత రోజురోజుకూ పెరుగుతోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. డిజిటల్ ప్రపంచాన్ని ముందుకు నడపడానికి భారీ మొత్తంలో విద్యుత్ అవసరమని అన్నారు.రాబోయే రోజుల్లో ఏఐ రంగంలో కోటి మంది యువతకు శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మోదీ తెలిపారు. ప్రాచీన కాలంలో 'సప్త సింధు' ఏ విధంగా దేశ శక్తి సామర్థ్యాలకు ప్రతీకగా నిలిచిందో గుర్తుచేసిన ప్రధాని, ఇప్పుడు వికసిత్ భారత్ నిర్మాణానికి అదే తరహాలో 'సప్తధార' శక్తి అవసరమని పేర్కొన్నారు.

80వ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఢిల్లీ ఎర్రకోటలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు దేశ చరిత్రలో తొలిసారిగా వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ చారిత్రక వేడుకలకు దేశవ్యాప్తంగా వివిధ రంగాల నుంచి దాదాపు 5,000 మంది ప్రత్యేక అతిథులు హాజరయ్యారు!

**హాజరు కానీ ఖర్గే, రాహుల్ గాంధీ..**

స్వాతంత్ర్య వేడుకల్లో ఈసారి కూడా లోక్సభ, రాజ్యసభల్లో విపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే హాజరుకాలేదు. సీటింగ్, ఇతర ప్రొటోకాల్స్ వారి పదవులకు అనుగుణంగా ఉండటం లేదని కాంగ్రెస్ గతంలో ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వారు వరుసగా రెండోసారి గైర్హాజరయ్యారు.

# నీటి విషయంలో రాజీ పడం

(మొదటి పేజీ తరువాయి)

అంశాలని తెలిపారు. ''ఇప్పటికే ఉస్మానియా కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణంలో ఉంది. 8 కొత్త మెడికల్ కాలేజీలకు భవనాలు నిర్మిస్తున్నాం. విద్యా సూచీలో 21వ స్థానంలో ఉన్న తెలంగాణ 14కు చేరుకుంది. నియోజకవర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాం. వందకు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మించే లక్ష్యంతో ఉన్నాం. ప్రభుత్వ స్కూళ్లలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం పెడుతున్నాం. అక్రమాలు జరగకుండా టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహించాం. త్వరలో జరిగే ఖేల్ ఇండియా పోటీలకు హైదరాబాద్ అతిథ్యం ఇస్తుంది. టీఎస్ ఐపాస్ ద్వారా రూ.1.95లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం.

**72 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం..**

ఉద్యోగ నియామకాలను ప్రభుత్వం అత్యంత కీలక బాధ్యతగా తీసుకుందని, ఇప్పటి వరకు 72 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను



పూర్తి చేశామని సీఎం రేవంత్రెడ్డి వెల్లడించారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, మెగా డీఎస్సీ నియామకాలను విజయవంతంగా నిర్వహించి నియామక పత్రాలు అందించామని తెలిపారు. మరో 78వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. ప్రఖ్యాత సంస్థలు హైదరాబాద్ జీసీసీలు ఏర్పాటు చేస్తున్నాయి. నగరంలో ఇప్పటికే 355కు పైగా జీసీసీలు పనిచేస్తున్నాయి. అమెజాన్ సంస్థ రాష్ట్రంలో 7 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే ఉక్కు సంకల్పంతో ఉన్నాం. మహిళలను ఆర్టీసీ అద్దె బస్సులకు యజమానులుగా చేశాం. 15 లక్షలకు పైగా కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేశాం. రెండో విడత కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఇవాళే ప్రారంభించుకుంటున్నాం. వృద్ధ తల్లిదండ్రుల కోసం చట్టం చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ'' అని సీఎం వివరించారు.

## వెయ్యి కోట్లు ఇచ్చినా అలాంటి నేత దొరకరు..' జగ్గారెడ్డిపై సీఎం రేవంత్ ప్రశంసలు



**సంగారెడ్డి:** కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా సంగారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన ప్రసంగం ముగించే సమయంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై ప్రశంసలు కురిపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాముడైతే.. జగ్గారెడ్డి హనుమంతుడులాంటి వారని వ్యాఖ్యానించారు. ఓడిపోయినా ప్రజల మధ్యే జగ్గారెడ్డి తిరుగుతున్నారంటూ ప్రశంసించారు.''రూ.వెయ్యి కోట్లు ఇచ్చినా జగ్గారెడ్డి లాంటి నాయకుడు దొరకరు. ఆయన్ను ఓడించడం మీ దురదృష్టం. కుటుంబాన్ని కూడా వదిలేసి ప్రజల కోసం తిరిగే నేత. నాయకులకు మార్కులు వేస్తే.. నాకన్నా మంచి మార్కులు జగ్గారెడ్డికే వస్తాయి. ఇక్కడేం జరుగుతుందో నాకు తెలియదు గానీ.. జగ్గారెడ్డి ప్రజాజీవితంలో ఉండాలి''అని సీఎం వ్యాఖ్యానించారు.

## రేపు మూడు జిల్లాల్లో సీఎం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

బిచ్కుంద మండలం కందర్పల్లి చేరుకుని, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు కుమార్తె వివాహ విందుకు హాజరవుతారు. అనంతరం ములుగు జిల్లా మేడారం చేరుకుని వన దేవతుల సమ్మక్క-సారలమ్మ గద్దెలను దర్శించుకుంటారు.

అక్కడి నుంచి ములుగు పట్టణానికి చేరుకుని గట్టమ్మ ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన పైలాన్ ఆవిష్కరించి, కొత్త కలెక్టరేట్ సముదాయాన్ని ప్రారంభిస్తారు. అక్కడ నుంచి హన్మకొండ జిల్లా పరకాల చేరుకుని వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఆవిష్కరిస్తారు. అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

## ఉగ్ర ఆపరేషన్‌లో సాహసం 'టైసన్‌కు' గుర్తింపు

**ఢిల్లీ:** సాయుధ బలగాల్లో విశిష్ట సేవలు అందించిన సైనికులను గుర్తించి, స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వారికి పతకాలు అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో శౌర్య పురస్కారాలతో పాటు వివిధ ఆపరేషన్లలో తెగువ చూపిన వారిని మెన్షన్-ఇన్-డిస్పాచెస్ జాబితాలో చేర్చి గౌరవించింది. ఇందులో ఓ ప్రత్యేక 'సైనికుడి' పేరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉగ్ర మూకలను వేటాడే ఆపరేషన్లో పాల్గొని, అసాధారణ ధైర్య సాహసాలను ప్రదర్శించిన 'టైసన్' అనే సైనిక జాగిలం ఈ గుర్తింపును సొంతం చేసుకోవడం విశేషం.

**ఉగ్ర ఆపరేషన్‌లో పాల్గొని..**

భారత సైన్యానికి చెందిన 'టైసన్'.. జర్మన్ షెపర్డ్ జాతికి చెందిన శునకం. రీమౌంట్ వెటర్నరీ కోర్ విభాగానికి చెందిన ఈ జాగిలం.. ప్రస్తుతం 2 పారా ప్రత్యేక దళాల్లో సేవలందిస్తోంది. ఈ ఏడాది జనవరిలో జమ్మూ కశ్మీర్లో జరిగిన ఉగ్ర ఆపరేషన్లో కీలక పాత్ర పోషించింది. కిశ్త్వాడ్ జిల్లాలోని చాత్రూలో జైషే మహ్మద్ ఉగ్రమూకలు ఉన్నట్లు భద్రతా దళాలకు సమాచారం అందింది. రంగంలోకి దిగిన సైన్యం.. జమ్మూపోలీస్, సీఆర్పీఎఫ్, తదితర విభాగాలతో కలిసి ఆపరేషన్ త్రాషి చేపట్టింది. అటవీ ప్రాంతంలో ఉన్న ఓ ఇంటి దగ్గరకు చేరుకోగానే.. అందులో దాక్కున్న ఉగ్రమూకలు కాల్పులు జరిపారు. ఇందులో మొదటి బుల్లెట్ టైసన్ కాలులోకి దూసుకెళ్లింది. అయినా, ఎలాంటి బెరుకూ లేకుండా ఆ జాగిలం ముందుకే సాగింది. అనుసరించి వెళ్లిన భద్రతా దళాలు ఉగ్రవాదుల కదలికలను గుర్తించాయి. జైషే సీనియర్ కమాండర్ సైఫుల్లా సహా ముగ్గురు ఉగ్రవాదులను మట్టుపెట్టి ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తిచేశాయి. తీవ్రంగా గాయపడిన టైసన్ను హెలికాప్టర్‌లో తీసుకొచ్చి చికిత్స అందించారు. అనంతరం కొన్ని రోజుల్లో ఆ జాగిలం పూర్తిగా కోలుకుంది.

## రేపే శబరిమల ఆలయ పునఃప్రారంభం

**శబరిమల, ఆగష్టు 15:** కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప ఆలయం ఆదివారం తెరుచుకోనుంది. చింగం మాస పూజల నిమిత్తం ఆలయాన్ని తెరుస్తున్నామని, భక్తులకు సౌకర్యాలు కలిపించేందుకు ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డ్ (టీడీబీ), కేఎస్ఆర్టీసీ తగిన ఏర్పాట్లు చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఆలయ పూజారి కందరారు బ్రహ్మదత్తన్ సమక్షంలో ఆలయ ప్రధాన పూజారి ప్రసాద్ ఇ.డి.ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని తెరుస్తారని టీడీబీ ఓ ప్రకటనలో తెలిపింది. మలయాళ నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని ఈనెల 17న ఉదయం 5 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. చింగం మాస పూజలు ముగిశాక ఆగష్టు 21 రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేసి, తిరిగి ఓనం పండుగ పూజల కోసం ఈనెల 24న తెరుస్తారు.

# ఆరునెల్లకొకసారి ఉద్యోగాల భర్తీ

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొని పేదలకు మేం సంక్షేమాన్ని అందిస్తున్నాం. మా పథకాలపై చాలా మంది చాలారకాలుగా మాట్లాడుతున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను నేను ప్రశ్నిస్తున్నా.. ఏనాడైనా పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన మీకు వచ్చిందా? మీరిచ్చిన దొడ్డు బియ్యం ఏనాడైనా పేదలు వండుకొని తిన్నారా? మేం ఇచ్చిన సన్న బియ్యం బ్రేలకు, కోళ్లకు దాణాగా వాడారా? రేషన్లో సన్నబియ్యం ఇవ్వడంతోనే మార్కెట్లో బియ్యం రేట్లు తగ్గాయి. కాంగ్రెస్ వస్తే కరెంటు పోతుంది అన్నారు.. ఏనాడైనా పోయిందా?'' అని సీఎం ప్రశ్నించారు.

''వరి వేస్తే... ఉరి వేసుకున్నట్లే అని ఆనాడు కేసీఆర్ అన్నారు. ఆయన మాత్రం తన వందలాది ఎకరాల్లో వరి పండిస్తున్నారు. రూ.500 బోనస్ ఇచ్చి మరీ వడ్లు మేం కొంటున్నాం. నేను రైతుబంధును బంద్ చేయలేదు. 37 నెలల్లో 70లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.36 వేల కోట్ల రైతుబంధు నిధులు వేశాం. రెండుసార్లు సీఎం అయిన కేసీఆర్ రైతు రుణమాఫీ చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రైతు రుణమాఫీ చేశాం. అప్పులు లేని రైతులు తెలంగాణలో ఉన్నారని కేంద్ర ప్రభుత్వమే చెప్పింది. 32 నెలల్లో వడ్లు కొని రూ.90 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. రైతులకు ఉచిత కరెంటు కోసం ఏడాదికి రూ.35 వేల కోట్లు చెల్లిస్తున్నాం. రైతుల కోసం ఇప్పటివరకు లక్షా 75వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ హయాంలో రైతు రాజు అయ్యాడు.

''మీ తమ్ముడు రేవంత్ రెడ్డిని ఆశీర్వదించడానికి మేం ఇచ్చిన పాలపిట్ట చీర కట్టుకొని మహిళలు వచ్చారు. ఈసారి మహిళలకు సారె కింద చిలకపచ్చ చీరలు పంపిణీ చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించాం. ఉచిత బస్సు పథకానికి రూ.11 వేల కోట్లు ఆర్టీసీకి ఇచ్చాం. మా అక్కలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తుంటే ఆ ఛార్జీలు నేను కడుతున్నా''నని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

''గుడి, బడి లేని ఊరు ఉండొచ్చేమో గానీ.. ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు మాత్రం ఉండదు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే మహిళల రాజ్యం. మహిళలకు ఐదేళ్లు మంత్రి పదవి ఇవ్వని కేసీఆర్ ఇప్పుడు వారి గురించి మాట్లాడుతున్నారు. కేసీఆర్ కుటుంబం, బంధువులకు ఉద్యోగాలు ఇచ్చారు.. కానీ, మన పిల్లలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. ఆరు నెలలకు ఒకసారి నోటిఫికేషన్లు వస్తాయి. నిరుద్యోగులు చదువుకోవాలి. ఎవరి ప్రలోభాలకూ గురికావొద్దు. మీకు ఉద్యోగాలిచ్చే బాధ్యత మాది.. ఆదుకొనే బాధ్యత మాది. దుర్మార్గులు మీ వద్దకు వస్తారు.. మాయమాటలు చెప్తారు.. నమ్మకండి. విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్తున్నాం. సంక్షోభంలో ఉన్నా సంక్షేమం వైపు కొనసాగిస్తున్నాం. 12 ఏళ్ల బీజేపీ పాలన, పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల మా పాలన పోల్చి చూడండి'' అని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



# సందడిగా ఎట్ హోం

- హాజరైన హైకోర్టు సీజే ఏకే సింగ్, సీఎం రేవంత్, మంత్రులు
- గైర్హాజరైన బీఆర్ఎస్ నేతలు

హైదరాబాద్, (మనం బ్యూరో): 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం ఎట్ హోం కార్యక్రమం సందడిగా సాగింది. లోక్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఇచ్చిన తేనీటి విందుకు హైకోర్టు సీజే ఏకే సింగ్, సీఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ ప్రసాద్ కుమార్‌తో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. వీరితో పాటు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు తదితరులు హాజరయ్యారు. గవర్నర్ శుక్లా దంపతులు అతిథులకు ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఎట్ హోం కార్యక్రమం సందర్భంగా గవర్నర్ శుక్లా ఆహూతుల వద్దకు విచ్చేసి ఆప్యాయంగా పలకరించారు.



## ఇన్‌స్టాగ్రామ్ ఆపడం... మా గొంతునొక్కడమే

(మొదటి పేజీ తరువాయి)

తాము భయపడమని దీప్కే పేర్కొన్నారు. తమను అడ్డుకోవాలనుకునేవారు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంచుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రధాని మోడీ ఎర్రకోట నుంచి జాతినుద్దేశించి ప్రసంగించడానికి ముందు ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏ పార్టీ అధికారంలో ఉన్నా మారడం లేదని దీప్కే అన్నారు. మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలోని తన సొంత గ్రామమైన సంతుక్ పింప్రీ నుంచి ''స్కూల్ ఠీక్ కరో'' ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై తల్లిదండ్రులు, గ్రామస్థులు, సర్పంచ్‌లు సామాజిక తనిఖీలు చేసి నిలదీయాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. భారీ ప్రచారాలకు ఖర్చు చేసే డబ్బును గ్రామీణ పాఠశాలలు, విద్యార్థుల కోసం వెచ్చిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం కోసం తాము బృందాలను ఏర్పాటు చేశామని, వారు గ్రామాలను సందర్శించి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తారని తెలిపారు.

## హర్మ్యాజ్‌ను స్వాధీనం చేసుకోలేరు

(మొదటి పేజీ తరువాయి)

లొంగబోమని స్పష్టం చేశారు. హర్మ్యాజ్ ద్వారా నౌకలు స్వేచ్ఛగా ప్రయాణిస్తున్నాయని అమెరికా చెబుతున్న మాటల్లో నిజం లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే.. జలసంధి పూర్తిగా తమ నియంత్రణలోనే ఉందన్నారు. తమ సాయుధ దళాల అనుమతి లేకుండా ఏ వాణిజ్య నౌక కూడా ఈ మార్గంలో ప్రయాణించబోదని స్పష్టం చేశారు. హర్మ్యాజ్ విషయంలో అమెరికా తప్పుడు అంచనాలు వేస్తోందన్నారు.

**ట్రంప్ ఏమన్నారంటే..?**

యుద్ధంలో ఇరాన్‌ను ఓడిస్తామని.. ఆ దేశం ఓటమిని చవిచూసిన అనంతరం హర్మ్యాజ్‌ను అమెరికా భూభాగంగా ప్రకటిస్తామని శనివారం జరిగిన మీడియా సమావేశంలో ట్రంప్ పేర్కొన్నారు. ఆ దేశం వద్ద అణ్వాయుధ సామర్థ్యం ఉండడం ఎప్పటికైనా ప్రమాదమేనని.. అందుకే దానిని నాశనం చేయాలనే లక్ష్యంతో యుద్ధానికి దిగినట్లు వెల్లడించారు.

## ఇంటర్వ్యూల్లోనే 90% అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికీ కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు వీధుల్లోకి వస్తున్నారు. పేపర్ లీక్ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇంటర్వ్యూ సమయంలో 90 శాతం అవినీతి జరుగుతోంది. కులం, మతం, భావజాలం.. వంటి ఆధారంగా కొందరికి అనుకూలంగా వ్యవహరిస్తుండటంతో.. అర్హులైన అభ్యర్థులు నష్టపోతున్నారు. ప్రజాగ్రహం మరిన్ని నిరసనలకు దారితీయక ముందే.. వ్యవస్థలను సరిదిద్దుకోవాలి. అవినీతి, అవకతవకల ఆరోపణలను తేలిగ్గా విస్మరించలేం.

ఉన్న సమయాన్ని ఉపయోగించుకోవాలి. నిరసనల పేరిట అరాచకాన్ని, హింసను సమర్థించను'' అని రామ్‌దేవ్ పేర్కొన్నారు. అలాగే రాజకీయ పార్టీలకు సూచనలు చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకదాన్ని మరొకటి శత్రువులుగా భావించుకోకూడదన్నారు. ప్రభుత్వం, ప్రతిపక్షంతోపాటు భారత్‌లోని కులాలు వర్గాల మధ్య పరస్పరం గౌరవం ఉండాలని పిలుపునిచ్చారు.

ఇటీవల నీట్ పేపర్ లీక్ వ్యవహారంతో దేశవ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దాంతో ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. మరోవైపు ఝార్ఖండ్‌లో విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన గళం వినిపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రామ్‌దేవ్ బాబా స్పందన వచ్చింది.

## భారత్-అమెరికా సంబంధాలు మరింత బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇరు దేశాల మధ్య ఉన్న స్నేహ బంధం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. సింగపూర్ ప్రభుత్వం భారత్‌తో తమకున్న వ్యూహాత్మక, ఆర్థిక బంధాన్ని గుర్తుచేసుకుంటూ అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా ప్రత్యేక సందేశాన్ని విడుదల చేస్తూ.. ఇరు దేశాల మధ్య డిజిటల్ కనెక్టివిటీ, గ్రీన్ ఎనర్జీ, రక్షణ రంగాల్లో భాగస్వామ్యం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించింది.

## ఇండోనేసియాలో భారీ భూకంపం

(మొదటి పేజీ తరువాయి)

నమోదైనట్లు తెలిపాయి. ఎండే నగరానికి 68 కి.మీ దూరంలో, 10 కి.మీ లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. అక్కడికి కొద్దిసేపటి క్రితమే అదే ప్రాంతంలో 6.1 తీవ్రతతో భూమి కంపించినట్లు అధికారులు వెల్లడించారు. వరుసగా రెండుసార్లు భూమి కంపించడం, భూకంప తీవ్రత అధికంగా ఉండటంతో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. తీర ప్రాంతాలు, నదీ పరివాహక ప్రాంతాల నుంచి దూరంగా వెళ్లిపోవాలని ప్రజలను ఆదేశించారు. 0.5 మీటర్ల నుంచి 3 మీటర్ల ఎత్తులో కెరటాలు ఎగసిపడే అవకాశముందని హెచ్చరించారు. ఆస్తి, ప్రాణనష్టంపై ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

## 'వందేమాతరం ఆలాపన'.. సోనియాపై బీజేపీ విమర్శలు..

ఖండించిన కాంగ్రెస్

**ఢిల్లీ, ఆగష్టు 15:** వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించడంపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారంటూ బీజేపీ ఆరోపించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఈ ఘటన చోటుచేసుకుందని బీజేపీ అధికార ప్రతినిధి గోపాల్ కృష్ణ అగర్వాల్ పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను అగర్వాల్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ''వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో సోనియా గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. వందేమాతరం కేవలం గేయం మాత్రమే కాదు. స్వాతంత్ర్య పోరాటం, జాతీయ చైతన్యం, దేశభక్తికి ప్రతీక. కాంగ్రెస్ వైఖరి అత్యవసర పరిస్థితి నాటి ధోరణిని గుర్తు చేస్తోంది'' అని విమర్శలు గుప్పించారు. మరోవైపు బీజేపీఅధికార ప్రతినిధి ఆర్పీ సింగ్.. సోనియా గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో ఆమె ఆగ్రహం వ్యక్తం చేసి, పార్టీ కార్యకర్తలను ఆపాలని కోరారని మండిపడ్డారు.

**ఖండించిన కాంగ్రెస్:** అయితే కాంగ్రెస్ ఈ ఆరోపణలను ఖండించింది. వందేమాతరం పూర్తి గేయాన్ని ఆపే ప్రయత్నం జరగలేదని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ స్పష్టం చేశారు.

# 7,437 పోస్టుల భర్తీకి నియామక ప్రక్రియ

**ఏడేళ్ల వరకు వయోపరిమితి పెంచుతూ ఉత్తర్వులు జారీ**

**ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 9 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరణ**

హైదరాబాద్, మనం ప్రతినిధి: తెలంగాణలో పోలీస్, ఫైర్, జైళ్లు, ఎస్‌పీఎఫ్, ఎక్సైజ్, ట్రాన్స్‌పోర్ట్, ఫారెస్ట్ శాఖల యూనిఫామ్ సర్వీసు ఉద్యోగార్థులకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితిని ఇప్పటికే ఉన్న ఐదేళ్ల సడలింపునకు అదనంగా మరో రెండేళ్లు పెంచింది. దీంతో మొత్తం ఏడేళ్ల వరకు వయోపరిమితి సడలింపు వర్తించనుంది. మరోవైపు 7,437 పోస్టుల భర్తీకి నియామక ప్రక్రియ కొనసాగుతోంది. ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 9 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. అయితే, అభ్యర్థులంతా అధికారిక వెబ్ సైట్ ద్వారానే దరఖాస్తు చేయాలని సూచించింది. గత కొంతకాలంగా పోలీసు కొలువుల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ప్రభుత్వం తీపికబురు అందించింది. యూనిఫామ్ సర్వీసుల డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితిని మరో రెండేళ్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం ఏడేళ్ల వరకు వయోపరిమితి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. నిరుద్యోగ యువత నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. గతంలో నియామకాల్లో ఏర్పడిన విరామాలు, వయోపరిమితి దాటిపోతున్న అభ్యర్థుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఈ సడలింపు కల్పించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే 2026 మే 18 నుంచి ఐదేళ్ల వయోపరిమితి పెంపు అమల్లో ఉండగా.. ఇప్పుడు దానికి మరో రెండేళ్లు జత కావడంతో పోలీస్ ఉద్యోగాలకు అర్హత సాధించే అభ్యర్థుల సంఖ్య పెరగనుంది.

**7,437 పోస్టులతో భారీ నియామకాలు..**

మరోవైపు తెలంగాణ పోలీస్ శాఖలో భారీ స్థాయిలో ఉద్యోగ నియామకాలకు రంగం సిద్ధమైంది. తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) ఇటీవల 7,437 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసింది. పోలీస్, అగ్నిమాపక, జైళ్లు, ఎస్పీఎఫ్ శాఖలకు సంబంధించి నాలుగు వేర్వేరు ప్రకటనలను విడుదల చేసింది. వీటిలో ఎస్సై, ఏఎస్సై, కానిస్టేబుల్ తదితర పోస్టుల్లో.. ప్రభుత్వం తాజాగా వయోపరిమితిని పెంచడంతో ఈ నియామకాల్లో గతంలో వయసు కారణంగా అవకాశం కోల్పోయిన పలువురు అభ్యర్థులకు కూడా అవకాశం లభించనుంది.



గోల్కొండలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి



జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న సీఎం





పోలీసు ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి



స్వాతంత్ర్య వేడుకల్లో సీఎం సతీమణి, కూతురు, మనమడు, తదితరులు



వేడుకల్లో పాల్గొన్న సీఎం కుటుంబసభ్యులు



సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల దృశ్యాలు





అమరవీరుల స్థూపానికి నివాళ్లర్పిస్తున్న సీఎం



పలువురికి అభివాదం చేస్తున్న గవర్నర్



అసెంబ్లీ ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, కోదాండరాం, విజయశాంతి తదితరులు



శాసనమండలి ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లర్పిస్తున్న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, కోదాండరాం, విజయశాంతి తదితరులు



సీఎం రేవంత్‌రెడ్డితో గవర్నర్



తెలంగాణ తల్లి విగ్రహం వద్ద శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, కోదాండరాం, విజయశాంతి తదితరులు



పోలీసుల గౌరవవందనం స్వీకరిస్తున్న హైకోర్టు ఛీఫ్ జస్టిస్





జెండా వందనం చేస్తున్న హైకోర్టు ఛీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్‌సింగ్



## అమ్మ కరిగిపోతుంది

ఇంటి వెలుగై అమ్మ కరిగిపోతుంది
కంటి కొసల నుంచి దుఃఖమై
జారిపడుతుంది

కడగండ్లను గుండెకు కట్టుకొని
దుఃఖపు దుప్పటి కప్పుకొని
రాతిరిని మోస్తుంది

మనిషి మనిషికి ఒక రూపం ఎత్తి
జీవం పోస్తుంది

తరగని అమృత బిందువుల మాటలతో
ఎంత తుడిచినా మనసులు వికసిస్తలేవు
అమ్మ ఇంటి మౌనమై
వెలుగుతూ కాలిపోతున్న కాగడ
అమ్మ పెంచిన పంటలే మృగాలై
అమ్మను తినేస్తున్నవి

అమ్మ వంటి వెలుగులన్నీ ఒలిచి
పిల్లలకు తొడుగుతుంది
పిల్లలను నిత్యం తన ఎద
పై ఆడిస్తుంది

భర్త కంటి వెలుగై కాస్తుంది
సమయానికే తీరిక ఇయ్యకుండా
తిరుగలైతుంది

ఎప్పటికీ ఎండిపోనీ ఇంటి
జీవ ధార అమ్మ

**- గుండెల్లి ఇస్తారి**
9849983874

# దిద్దుబాటు చర్యలకు దిగిన ఆర్ఎస్ఎస్



జెన్-జడ్ ఉద్యమం ఒక పార్టీని కాదు దాని పునాదులు కదిలేలా చేసిన ఉద్యమం. కాదంటే విద్యార్థులు నిరసన విరమించాక ప్రభుత్వం కంటే దాని వెనక ఉండే బహిరంగ రహస్య శక్తి ముందుకొచ్చి వినిపించిన స్పందనలే ప్రముఖంగా వినిపించడం మనం గమనించవచ్చు. నిన్నటిదాకా విద్యార్థులలో సంఘ విద్రోహ శక్తులు ఉన్నారని, వారికి విదేశాల నిధులు వస్తున్నాయి అని, వారి వెనుక పక్క దేశాల వారు ఉండి చేస్తున్నారని మాట్లాడిన వారందరూ విద్యార్థుల నిరసన ముగిసాక ప్రభుత్వం ప్రకటన చేశాక గమ్మునుండి పోయారు. నిజానికి అధికార పార్టీ నేతలు కూడా సైలెంట్ కావడానికి వారిని నడిపించే శక్తి ఆజ్ఞ అనేది ఎందరికి ఎరుక. కాదంటే నమ్మకం లేదంటే ఆ జంతర్మంతర్ నిరసన ముగిసాక ప్రభుత్వం కంటే వేగంగా, విద్యార్థుల పట్ల సానుభూతి కనిపించేలా మాట్లాడుతూనే, వారి ఆలోచనలకు భిన్నంగా యువత ఉన్నదని మాట్లాడింది ఎవరో తెలుసా? ఇటీవలి ప్రధాన పత్రికలన్నీ ఒకసారి తిరగేస్తే వారెవరో సులభంగానే అర్థం అవుతుంది. వారి స్పందన తర్వాతనే మన ప్రధానమంత్రి విద్యార్థులను క్షమిస్తున్న అని అన్నారు. అప్పటివరకు వారిని ఎట్లా అణచాలని, ఉద్యమాన్ని నీరుగార్చడం ఎట్లా అని ప్రభుత్వం, వారి అనుచరగణం మొత్తం ఆలోచించింది. కానీ వారి వెనక ఉన్న శక్తి ఎప్పుడైతే విద్యార్థులతో మాట్లాడండి అన్నారో అప్పుడు మోదీ గారు వీడియో విడుదల చేశారు. ఒకంతకు చాలా సంతోషం. ఈ రకంగానైనా విద్యార్థుల పట్ల వారి అనుచరగణం చేసిందంతా కావాలని చేసిందే తప్పా అందులో వాస్తవం లేదని వారి అసలు రూపాన్ని తెలుసుకోడానికి అయినా పనికి వచ్చింది. నిన్నటికి నిన్న వారి శక్తి ప్రధాన్ మాటలు సోషల్ మీడియాలో వైరల్ అయినవి. జెన్ -జడ్, జెన్-ఆల్ఫా దేశ ద్రోహులు కాదు, వారు దేశ భవిత అన్నారు. అంతే కాకుండా వారంతా అత్యంత నిజాయితీ పరులు అని కూడా అన్నారు. దానితో పాటుగా వారు చాలా ప్రశ్నలు అడుగుతారు. లాజిక్‌గా అడుగుతారు. మనం బాధ్యతగా చెప్పాలి అన్నారు. ఇటీవల జెన్-జడ్, జెన్-ఆల్ఫాతో కలిసి పని చేయండి అని వారు అన్నారు. వారు కలిసి పని చేయమని, యువత గురించి ఉప దేశాలు ఇచ్చింది ఎవరికో అనేది కొంచం భారత రాజకీయాలను పరిశీలిస్తున్న వారికి ఎవరికైనా సులభంగా అర్థం అవుతుంది. ఇవన్నీ ఏమి తెలుపుతున్నవి. ఎవరి ఆజ్ఞలు అమలవుతున్నాయి అనేది పెద్ద పెద్ద పరిశోధనలు చేసిన రాజకీయ విశ్లేషణలు ఏమి అవసరం లేదు. రోజు వారి వార్తా పత్రికల ప్రధాన కథనాలను జోడిస్తూ విశ్లేషణ చేసుకున్న అర్థం ఉంటుంది.

ఈ దేశంలో చాలా సంఘటనలు జరిగినపుడు ఏ మాత్రం సంబంధం లేనట్టు ఉన్న ఆర్ఎస్ఎస్ ఇప్పుడు మాత్రం అంత వేగంగా స్పందించింది ఎందుకు?!. నెలలపాటు మణిపూర్‌లో మారణ హోమం సాగినా, రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఢిల్లీ రోడ్ల మీద ఏడాదిపాటు కూసున్న పట్టనట్టు ఉన్న ఆర్ఎస్ఎస్ విద్యార్థుల అలజడికి ఉలికి పడి నెల రోజుల్లోపే దిద్దుబాటు చర్యలకు పూనుకుంది. ఎందుకు? ఎందుకంటే నిన్నటిదాకా బీజేపీ మొదట్లో ఏ ఎజెండా చెబితే ఆ ఎజెండాను అనుసరించిన యువతనే నేడు నేరుగా వారిని ప్రశ్నించింది. మొదటి సారి వారంతా మోడీ ప్రభుత్వ వ్యతిరేక గొంతుకను వినిపించేసరికి ఆర్ఎస్ఎస్ భయపడింది. మోహన్ భగవత్ నేరుగా విద్యార్థులను వారి పోరాటాన్ని ఉద్దేశించి ప్రభుత్వానికి, వారి అనుచరులకు పరోక్షంగా సందేశాన్ని ఇచ్చేలా చేసినవి. రైతు ఉద్యమంలో, మణిపూర్ ఉద్యమంలో పాల్గొన్న చాలామందికి ఏవేవో భావజాలాలు అంటగట్టి వారిని అణచివేయడానికి తీవ్రంగా ప్రయత్నించింది. కానీ ఈ విద్యార్థులకు ఏ భావజాలాన్ని అంటగట్టాలో అర్థంకాక ఊరుకున్నది. నిన్నటిదాకా ఏ అడ్డు లేకుండా వారి ప్రాపగండ ప్రచారంలో పెట్టుకుని 2029 ఎన్నికల నాటికి వారనుకున్న లక్ష్యాన్ని సాధిద్దాం అనుకున్నారో అది ఈ విద్యార్థుల ఉద్యమంతో ఒక్కసారిగా వారిని వెనక్కి నెట్టింది. అందుకే ఉన్నపళంగా దాన్ని చక్కదిద్ది మళ్ళీ యువతను వారి దారిలోకి తెచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నది. ప్రధానీ గారు విద్యార్థులను క్షమిస్తున్నాను అన్నా, వారిపై కేసులు పెట్టబోమని చెప్పిన అవేమీ ప్రభుత్వం దానికదే తీసుకున్న నిర్ణయం కాదు. ఎవరైతే ప్రభుత్వాన్ని ఇన్ని రోజులు సమర్థించారో వారే ఈ నిరసనలో ఎక్కువగా ఉండటం కూడా వారిని ఆత్మరక్షణలో పడేలా చేసింది.

ఇండియా ఇంటర్నేషనల్ మూవ్‌మెంట్ టు యునైటెడ్ నేషన్స్ 15వ ఛాంపియన్షిప్ కాన్ఫరెన్సులోనే మోహన్ భగవత్ గారు పైన చెప్పిన మాటలన్నీ జెన్-జడ్, జెన్- ఆల్ఫాను ఉద్దేశించి అన్నవి. అదే సభలోనే భగవత్ గారు మాట్లాడుతూ విద్యకు జీడీపీలో 06 శాతం కేటాయించాలనే డిమాండ్‌కు మద్దతు తెలుపుతున్నామని అన్నారు. ఈ ప్రభుత్వమే 2020లో విద్యకు జీడీపీలో 06శాతం కేటాయింపులు లక్ష్యంగా పెట్టుకుని కేటాయింపుల్లో దిగజార్చిన విధానాన్ని విద్యార్థులు అదే జంతర్మంతర్ వేదికగా, సోషల్ మీడియాలో ప్రశ్నించారు. ఆ వేదిక ప్రశ్న పత్రాల లీక్ ఒక అంశంగా ఏర్పడిందే కానీ ఈ ప్రభుత్వం మొత్తంగానే విద్యా వ్యవస్థను ఎట్లా ధ్వంసం చేయ చూస్తున్నదని గమనిస్తున్న యువత అంత తీవ్రంగా స్పందించాల్సి వచ్చిందన్న విషయాన్ని గమనించే మోహన భగవత్ గారు ఆ వాఖ్యలు చేశారని అర్థం చేసుకోవచ్చు సులభంగానే. వారి ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న కాగ్ ఈ దేశంలో 29వేల పై చిలుకు పాఠశాలలు మూతపడ్డవని, లక్షల్లో పాఠశాలలు ఏకోపాధ్యాయులతో నడుస్తున్నవి వారి పాలన ఎక్స్-రే ను ప్రజల ముందు ఉంచింది. వీటితో పాటు విద్యలో విదేశీ విద్యాసంస్థలను, ప్రైవేట్ యూనివర్సిటీలు ప్రోత్సహిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీల పట్ల పక్షపాతం వహించి నిధులను తగ్గించడం చేసింది. పరిశోధనలకు నిధులను కుదించింది. దేశంలో ప్రఖ్యాతి గాంచిన ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే విశ్వవిద్యాలయాల్లో కూడా విపరీతంగా ఫీజులు పెంచి మధ్యతరగతి యువతకు వాటిలో సీట్ వచ్చిన బ్యాంకుల్లో రుణాలు తీసుకుని చదువుకునే దుస్థితికి నెట్టివేసిన విషయాన్ని ఈ జెన్ -జడ్ గుర్తించింది. దీనికి కారణం పేదల విద్య పట్ల పాలకుల అలసత్వ వైఖరే కారణమని వారు గ్రహించుకున్నారు. వేళ్ల కొసల మీద సమాచారాన్ని అందుకోగల ఈ జెంజీ, ఆల్ఫాలు సులభంగానే ప్రభుత్వం ఒక భావజాలం మాటున చేస్తున్న మోసాన్ని, తమకు జరుగుతున్న నష్టాన్ని పసిగట్టే గట్టిగా ప్రశ్నించాలని రోడ్ల మీదకు వచ్చారు. ఒక్కసారి మనకు మనమే ChatGPT కానీ, ఇతర ఆన్‌లైన్ వేదికను వేటిని అడిగినా అధికారికంగా ఉన్న సమాచారాన్ని వివరాలతో సహా ఇస్తుంది. ఈ నిరసనలు జరిగిన అన్ని రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వం ఏంటో అని సెర్చ్ చేసిన వెంటనే అది ఇచ్చే పేర్లు బీజేపీ మరియు దాని మిత్ర పక్షాలు అధికారంలో ఉన్నవే. ఒకటి రెండు కాంగ్రెస్ మరియు మిత్ర పక్షాలు మినహా. ఇక్కడ ఒక విషయాన్ని ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఇంత జరుగుతున్న ఈ దేశంలో ప్రధాన పత్రికలు మీడియా ఈ వాస్తవాలను ప్రజలకు చూపించడంలో విఫలమైనవి అనే కంటే కావల్చుకుని వాటి మీడియా కళ్లకు గంతలు కట్టుకుని, వారి మైకులు ముసుకుని ఉన్నవని చెప్పుకోవచ్చు. అందుకే ఈ తప్పులన్నిటిని కప్పి పుచ్చడానికి, జరిగిన నష్టాన్ని నివారించడానికి మోహన భగవత్ గారు, ఆర్ఎస్ఎస్ తెర మీదకు వచ్చింది. కావాలంటే సంఘటన జరిగినప్పటి నుండి వరుసగా వార్తా కథనాల్లో ప్రధాన వార్తగా ఎవరు ఉన్నారో చూస్తే అర్థం అవుతుంది. వారు మాట్లాడిన తర్వాతనే మోదీ గారు కూడా ప్రశ్నించడం నేర్చుకోవాలి, దానితో పాటుగా పరిష్కార మార్గాలు కూడా ఆలోచించాలి అని అనునయింపు వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

నీతా ముకేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ముంబై వేదికగా జరిగిన ఆ సమావేశంలో పాల్గొన్న మోహన్ భగవత్ దేశంలో ఇన్ని సంవత్సరాలుగా బీజేపీ దాని అనుబంధ సంస్థలు చేసిన అసంబద్ధ చర్యలను, వారు ప్రచారం చేసిన విద్వేష ప్రచారాలను అన్నిటిని గురించి ఖండనగా మాట్లాడారు. ఈ దేశంలో అసమానతలు ఉన్నంత కాలం రిజర్వేషన్స్ ఉండాలన్నారు. ట్రాన్స్‌జెండర్, భిన్న లైంగిక సమూహాల హక్కులను కాపాడటానికి నియమనిబంధనలు రూపొందించాలి అన్నారు. వారిని గౌరవించాలి సమాజంలో భాగస్వాములను చేసుకోవాలి అన్నారు. చైనా, పాకిస్తాన్ శాశ్వత శత్రువులు కాదు. విద్వేష ప్రచారాలు వద్దు అన్నారు. ఇప్పటిదాకా బీజేపీ అనుచర వర్గం వారి నాయకులు నిరసనకారులందరికీ చైనా, పాకిస్తాన్ లను అంటగట్టి కించపరిచేవి. ఇప్పుడు మోహన్ భగవత్ శాశ్వత శత్రుత్వం ఉండదు, విద్వేషం సమస్యలను పరిష్కరించదు అన్న మాటలను ఇప్పటికైనా ఈ దేశంలో మెజారిటీగా నిత్యం విద్వేష ప్రసంగాలను, కల్పిత కథనాలను ప్రచారం చేసే వారు చెవి కెక్కించుకుంటారా?. కొనసాగింపుగా ఎన్నికల్లో గెలవడం, ఆకట్టుకునే ప్రసంగాలు ఇవ్వడమే నాయకత్వం అనిపించుకోదు అన్నారు. ఇవి పరోక్షంగా ఎవరిని ఉద్దేశించి అన్నారో అర్థం చేసుకోవచ్చు. జంతర్‌మంతర్ దగ్గర జరిగిన నిరసనలో ఇవన్నీ అంశాలు కనపడినప్పుడు అసలు ఇవన్నీ అక్కడ ఎందుకు మాట్లాడాలి అని ప్రశ్నించిన వారికి భగవత్ ప్రసంగమే సమాధానం. వారు యువత, ఈ తరం సమాజంలోని భిన్న వర్గాలు తమ తమ ఆకాంక్షలను వెలిబుచ్చడానికి ఒక అవకాశంగా ఆ నీట్ పేపర్ లీకేజీ అంశం, దానికి జంతర్‌మంతర్ ఒక వేదికగా దొరికింది. బీజేపీ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న శక్తి ఈ అంశాలన్నింటినీ పసిగట్టే లోపనివారణ చర్యలకు దిగింది. దాంట్లో భాగమే ఆ ముంబై వేదికగా జరిగిన సమావేశంలో వారు చెప్పిన మాటలైనా, అంతకముందు విద్యార్థులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలైనా. భగవత్ గారి మాటల వల్ల ఒక్క లాభమైతే బాగా ఇంతకాలం దేశంలో పాలకవర్గం ఏవైతే అంశాలను వారికున్న శక్తులతో అబద్ధాలను ప్రచారం చేసిందో అవన్నీ అబద్ధాలని ప్రజలు గమనించేలా చేస్తుంది. భావజాల సంఘర్షణ సంవాదంతో జరగడం ఏ సమాజమైనా తనను తాను మెరుగుపరుచుకోవడానికి, గతం కంటే మిన్నగా తనను మార్చుకోడానికి పనికొస్తుంది. కానీ విద్వేషంతో చేసే ప్రచారాలు, చర్యలు మనుషుల్లో శాశ్వత శత్రుత్వాన్ని, సమాజంలో శాశ్వత చీలికకు, నాగరిక సమాజం ఇప్పటిదాకా నిర్మించుకున్న సర్వమానవ శ్రేయస్సు విలువల సౌధం ధ్వంసానికి కారణమవుతాయి.

ఈ సందర్భంలో బుద్ధుడు చెప్పిన 'విన్నది మాత్రమే నమ్మకండి, సంప్రదాయం అని మాత్రమే నమ్మకండి, గురువు చెప్పా డని మాత్రమే నమ్మకండి. మీరే పరిశీలించి, అది మంచిదని తెలిసినప్పుడు స్వీకరించండి' అన్న ఈ మాటలు ఏ భావజాలాన్ని అనుసరించే వారికైనా ఎల్లల వేళలా అనువర్తింపజేసుకునే అంశాలు. చివరగా..'చర్చకు మరో రూపమే నిరసన. ప్రజా స్వామ్యంలో అది చట్టబద్ధమే'. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్న మాటలనైనా ఈ ప్రభుత్వం చెవికెక్కించుకుంటుందని.. పాలనలో ఆచరణలో పెడుతుందని ఆశిద్దాం.

**- దిలీప్.వి**
8464030808

# అజాత శత్రువు అటల్ జీ



రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని దక్కించుకున్న గొప్ప నాయకుడు వాజ్‌పెయి. ప్రజాసేవ కోసం బ్రహ్మచారిగా ఉండిపోయి తన జీవితం మొత్తం దేశం కోసం అంకితం చేశారు. రెండు సీట్ల పార్టీని దేశ రాజకీయ చరిత్రలోనే అధికార పార్టీగా మలచిన అపర చాణుక్యుడు.

పార్లమెంట్ సాక్షిగా నెహ్రూలాంటి నేతల్ని సైతం గడగడలాడించారు. హీటెక్కించే ప్రసంగాలు చేయడంలోనే కాదు.. హాస్యం పండిచండంలోనూ ఆయనకు ఆయనే సాటి. ప్రసంగాల్లో... చట్టసభల్లో మధ్య మధ్యలో కవిత్వాన్ని కలగలిపి అందరితో శెభాష్ అనిపించుకున్నారు. ఆయన వాగ్ధాటి ఎలాంటిదంటే.. భారత ప్రధానిగా ఉన్న నెహ్రూనే ఓ సందర్భంలో.. అటల్‌జీ దేశానికి ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీని, దాని మిత్రపార్టీలను దీటుగా ఎదుర్కొని.. మిత్రపక్షాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి అధికారం హస్తగతం చేసుకున్న నేత వాజ్పేయి. ప్రధానిగా పూర్తి పదవీకాలం పూర్తి చేసిన తొలి కాంగ్రెసేతర నేతగా వాజ్పేయి నిలిచారు. ఆర్ఎస్ఎస్, జనసంఘ్ నుంచి వచ్చినా బీజేపీలీడర్‌గా ఎదిగినా.. అన్నివర్గాల ప్రజల మనసును గెలుచుకున్న వ్యక్తి అటల్ బీహారీ వాజ్ పేయి. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఏర్పడ్డ ఎన్డీయే కూటమికి సెక్యూలర్ ఫేస్ ఇవ్వడానికి ఎంతగానో కృషిచేశారాయన.

అటల్ బిహారీ వాజపేయి డిసెంబర్ 25 1924 న గ్వాలియర్ లోని ఒక మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఆయన తల్లిదండ్రులు కృష్ణాదేవి, కృష్ణబిహారీ వాజపేయి. ఆయన తాత పండిట్ శ్యాం లాల్ వాజపేయి వారి పూర్వీకుల నివాస ప్రాంతమైన ఉత్తరప్రదేశ్‌లోని బటేశ్వర్ నుండి గ్వాలియర్‌లోని మొరీనాకు వలస వెళ్ళాడు. ఆయన తండ్రి కృష్ణబిహారీ వాజపేయి గ్వాలియర్ ప్రాంతంలో ఒక ఉపాధ్యాయుడు, కవి. వాజపేయి గ్వాలియర్ లోని సరస్వతి శిశు మందిర్‌లో విద్యాభ్యాసం చేశాడు. గ్వాలియర్ విక్టోరియా కళాశాల (ప్రస్తుతం లక్ష్మీబాయి కళాశాల)లో చేరి హిందీ, ఆంగ్లము, సంస్కృతంలో అత్యంత ప్రతిభావంతునిగా పట్టభద్రుడైనాడు. కాన్పూరు లోని దయానంద ఆంగ్లో వైదిక కళాశాల నుండి రాజనీతిశాస్త్రంలో ఎం.ఎ పట్టాను పొందాడు. ఎం.ఎ డిగ్రీని ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనాడు. వాజపేయి గ్వాలియర్‌లో ఆర్య సమాజపు యువ విభాగమైన ఆర్య కుమార్ సభతో తన సామాజిక కార్యశీలతను ప్రారంభించి, 1944లో ఆ విభాగానికి ప్రధాన కార్యదర్శి అయ్యాడు. ఆయన 1939లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో కూడా చేరాడు. బాబా ఆమ్టే ప్రభావంతో ఆయన 1940-44 లలో అధికార్ల శిక్షణా కేంద్రానికి హాజరైనాడు. ఆయన 1947 లో 'పూర్తి స్థాయి సేవకుడు' అనగా ఆర్.ఎస్.ఎస్. ప్రచారక్ అయ్యాడు. ఆయన దేశ విభజన తర్వాత జరిగిన అల్లర్ల వల్ల న్యాయ శాస్త్ర విద్యాభ్యాసాన్ని మధ్యలోనే ఆపేశాడు. రాష్ట్రీయ స్వయంసేయక్ సంఘ్ విస్తారక్ గా ఉత్తరప్రదేశ్ వెళ్ళిన వాజపేయి, అక్కడ దీన్ దయాళ్ ఉపాధ్యాయ నడుపుతున్న 'రాష్ట్రధర్మ' (హిందీ మాసపత్రిక), 'పాంచజన్య' (హిందీ వారపత్రిక) పత్రికలలోను, 'స్వదేశ్', 'వీర్ అర్జున్' వంటి దిన పత్రికలలోనూ పనిచేయటం ప్రారంభించాడు. 1942 ఆగస్టులో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో, ఆయన తన అన్న ప్రేమ్తో కలిసి 23 రోజుల పాటు అరెస్టయిన సందర్భంలో వాజపేయికి తొలిసారిగా రాజకీయాలతో పరిచయ మేర్పడింది. 1951 లో కొత్తగా ఏర్పడిన భారతీయ జనసంఘ్ అనే హిందూ దక్షిణ పక్ష రాజకీయ పార్టీలో పని చేయడానికి, దీన్‌దయాళ్ ఉపాధ్యాయతోపాటు వాజపేయిని ఆర్.ఎస్.ఎస్ నియమించింది. ఇది ఆర్.ఎస్.ఎస్‌తో కలిసి పని చేస్తున్న రాజకీయ పార్టీ. ఆయన ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న పార్టీ ఉత్తర విభాగానికి జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించాడు. అనతి కాలంలోనే జనసంఘ్ నాయకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ అనుయాయిగా, సహాయకునిగా మారాడు. 1957లో వాజపేయి బలరామ్‌పూర్ నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికయ్యాడు. ఆయన వాగ్ధాటి మూలంగా, అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఏదో ఒకరోజు వాజపేయి దేశ ప్రధాని అవుతాడని ఊహించాడు. ఆయనకు గల వాగ్ధాటి, సంస్థాగతమైన నైపుణ్యాల కారణంగా జనసంఘ్‌లో ముఖ్యనేతగా ఎదిగాడు.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ మరణానంతరం జనసంఘ్ మొత్తం బాధ్యత, యువ వాజపేయిపై పడింది. 1968లో జనసంఘ్ జాతీయ అధ్యక్షునిగా ఎదిగాడు. నానాజీ దేశ్‌ముఖ్, బాల్‌రాజ్ మధోక్, లాల్ కృష్ణ అద్వానీలతో కలిసి జనసంఘ్‌ను జాతీయస్థాయి ప్రాముఖ్యతను సంతరించుకునే దిశగా నడిపించాడు. 1975, 1977 ల మధ్య, భారత జాతీయ కాంగ్రెసు పార్టీకి చెందిన ప్రధాని, ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన ఎమర్జన్సీ కాలంలో అనేకమంది విపక్ష నాయకులతో పాటు అరెస్టు అయ్యాడు. 1977లో సంఘ సంస్కర్త జయప్రకాశ్ నారాయణ్, కాంగ్రెసు పార్టీకి వ్యతిరేకంగా సంఘటితమై పోరాడటానికి, అన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు ఇచ్చిన పిలుపు మేరకు, వాజపేయి జనసంఘ్‌ను కొత్తగా ఏర్పడిన సంకీర్ణ కూటమి, జనతా పార్టీలో విలీనం చేశాడు. 1977 సార్వత్రిక ఎన్నికలలో జనతా పార్టీ విజయం తరువాత ఆయన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేశాడు. విదేశీ వ్యవహారాల మంత్రిగా ఆయన ఐక్యరాజ్య సమితి యొక్క సర్వప్రతినిధి సభలో హిందీలో ప్రసంగించిన మొట్టమొదటి వ్యక్తిగా నిలిచాడు. 1979లో జనతా ప్రభుత్వం కూలిపోయే నాటికి వాజపేయి, స్వతంత్రంగా గౌరవప్రథమైన రాజకీయవేత్తగా, అనుభవజ్ఞుడైన నాయకునిగా ఎదిగాడు. వాజపేయి, జనసంఘ్, రాష్ట్రీయస్వయంసేవక్ సంఘ్‌ల నుండి వచ్చిన తన సహచరులను, ముఖ్యంగా దీర్ఘకాల స్నేహితులైన ఎల్.కె.అద్వానీ, భైరాన్ సింగ్ షెకావత్ లను కలుపుకొని 1980 లో భారతీయ జనతా పార్టీని ఏర్పరచి, మొట్టమొదటి అధ్యక్షునిగా పనిచేసాడు. జనతా ప్రభుత్వం తర్వాత వచ్చిన ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వానికి బలమైన విమర్శకునిగా అవతరించాడు.

995 నవంబరులో ముంబాయిలో జరిగిన బి.జె.పి సమావేశంలో బి.జె.పి అధ్యక్షుడైన లాల్ కృష్ణ అద్వానీ వాజపేయిని ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించాడు. 1996 మే నెలలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో బి.జె.పి విజయం సాధించింది. వాజపేయి 1996 నుండి 2004 ల మధ్య మూడు పర్యాయాలు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించాడు.

వాజపేయి ప్రభుత్వం యేర్పడిన నెలరోజులలోనే ప్రోక్రాన్ అణు పరీక్షలు జగిపారు. ఢిల్లీ-లాహోర్ బస్సును 1999 ఫిబ్రవరిలో ప్రారంభించారు. కార్గిల్ యుద్ధం, భారత్ పాకిస్తాన్ మధ్య మే - జూలై 1999 లో కాశ్మీర్ లోని కార్గిల్ జిల్లాలోను, మరికొన్ని సరిహద్దుల వద్దనూ జరిగింది. మూడవ దఫా పరిపాలనా కాలంలో అనేక దేశీయ ఆర్థిక, మౌలిక సంస్కరణలను చేపట్టాడు. వాటిలో ప్రైవేటు రంగాన్ని, విదేశీ పెట్టు బడులను ప్రోత్సహించాడు. 'నేషనల్ హైవే డెవలప్‌మెంటు ప్రాజెకు', 'ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన' వాజపేయి అభిమాన ప్రాజెక్టులు చేపట్టాడు. 2001లో వాజపేయి ప్రభుత్వం, ప్రాథమిక, మాధ్యమిక విద్యాభివృద్ధి లక్ష్యంగా సర్వశిక్షా అభియాన్ అనే ప్రసిద్ధ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

2005 డిసెంబర్ నెలలో వాజపేయి క్రియాశీల రాజకీయాల నుండి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించి, 'ఇకనుండి లాల్ కృష్ణ అద్వానీ, ప్రమోద్ మహాజన్‌లు భారతీయ జనతా పార్టీకి రామలక్ష్మణుల వంటివారు' అని ప్రకటించాడు. భారతదేశ రాజ్యసభలో అప్పటి ప్రధాని డా.మన్మోహన్ సింగ్ తన ప్రసంగంలో వాజపేయిని రాజకీయ భీష్మునిగా అభివర్ణించాడు. అటల్ బిహారీ వాజ్‌పేయిని ఆయన శత్రువులు కూడా విమర్శించరు. 'అజాత శత్రువు, సర్వప్రియుడు, సర్వమాన్య' లాంటి ఉపమానాలను ఆయన పేరుతో జోడిస్తారు. అనారోగ్య కారణాలతో అటల్ జీ 2018 ఆగస్టు 16న మృతి చెందారు. ఆటల్ జీ జన్మదినమైన డిసెంబర్ 25 ను భారత ప్రభుత్వం సుపరి పాలనా దినంగా ప్రకటించింది.

**ఆగస్టు 16... వాజ్ పేయి వర్ధంతి**

**- రామ కిష్టయ్యా సంగన భట్ల**
9440595494

# 'మార్క్సిస్ట్ చరిత్రకారుడు' సుమిత్



ఆధునిక చరిత్ర రచనలో అందెవేసిన ప్రముఖ 'మార్క్సిస్ట్ చరిత్రకారుడు' సుమిత్ సర్కార్ తన 87 ఏళ్ల వయసులో ఈ ఆగస్టు 13 నాడు మరణించడం కడు విషాదకరం. చారిత్రక నేపథ్యం ఉన్న కుటుంబంలో కలకత్తాలో సుమిత్ సర్కార్ 1939 లో జన్మించారు. ఆయన తండ్రి సుశోభన్ చంద్ర సర్కార్ ప్రఖ్యాత చరిత్రకారుడు. సుశోభన్ చంద్ర సర్కార్ ప్రెసిడెన్సీ కళాశాల, కలకత్తా విశ్వవిద్యాలయం మరియు జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయంలో చరిత్ర బోధకులుగా పనిచేశారు.

సుమిత్ సర్కార్ చారిత్రక నేపథ్యం ఉన్న కుటుంబంలో పెరగడం మూలంగా చిన్ననాటి నుండే చారిత్రక అవగాహనను పెంపొందించుకున్నారు. అదేవిధంగా సుమిత్ సర్కార్ మరో చరిత్ర ప్రొఫెసర్ అయిన తనికా సర్కార్‌ను వివాహం చేసుకోవడం తద్వారా వారి కుటుంబం మొత్తం చరిత్రతో సహా సంబంధాలను కలిగి ఉండి సరికొత్త చరిత్రని లిఖించింది. సుమిత్ సర్కార్ కుటుంబంలో మొదటగా ఆధునిక, ఉదారవాద సామాజిక - మత సంస్కరణల సంప్రదాయం ఉండేది. కాని క్రమంగా ఆయన తండ్రి సుశోభన్ చంద్ర సర్కార్ అనుసరించిన వామపక్ష ప్రభావం క్రమంగా ఆ కుటుంబంలో బలంగా కొనసాగింది.

సుమిత్ సర్కార్ కలకత్తాలోని ప్రెసిడెన్సీ కళాశాలలో చరిత్రలో బి.ఏ (ఆనర్స్) పూర్తి చేసిన పిదప కలకత్తా విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ మరియు పి.హెచ్.డి చేసి డాక్టరేట్ పట్టా పొందారు. ఆ తర్వాత ఆ కలకత్తా విశ్వవిద్యాలయంలోనే ఆయన బోధించారు. సుమిత్ సర్కార్ 1974 నుండి 2004 వరకు ఢిల్లీ విశ్వవిద్యాలయంలో బోధించి విద్యార్థులను చరిత్ర పట్ల ఎంతగానో ప్రభావితం చేశారు. సుమిత్ సర్కార్ అమెరికా మరియు యూరప్‌లోని అనేక ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. బెంగాల్ పునరుజ్జీవనం, ఆధునిక ఐరోపా చరిత్ర, చరిత్ర రచన మరియు రాజకీయ ఆలోచనపై సుమిత్ సర్కార్ రచనలు చేశారు. ఆయన రచనలలో 1973లో ప్రచురితమైన 'ది స్వదేశీ మూమెంట్ఇన్ బెంగాల్'(1903-1908) గ్రంథం మైలురాయిగా నిలిచిపోవడనే కాకుండా ఆధునిక భారతదేశ చరిత్రకారుడిగా ఆయనకు కీర్తిని తెచ్చిపెట్టింది. ఈ గ్రంథం బెంగాల్లోని జాతీయ వాద ఉద్యమంపై ప్రముఖ గ్రంథంగా నిలిచిపోయింది.

సుమిత్ సర్కార్ రాసిన 'మోడరన్ ఇండియా' (1885-1947) విద్యార్థులలో విస్తృతంగా ఉపయోగించబడే పాఠ్యపుస్తకంగా నిలిచింది. ఈ గ్రంథం ద్వారా శ్రామిక ప్రజల చైతన్యాన్ని ప్రజా పోరాటాల దిశగా మళ్లించడానికి కృషి చేశారు. అలాగే 'రైటింగ్ సోషల్ హిస్టరీ' (1998) మరియు మిడిల్ క్లాస్ లీడర్షిప్ ఇన్ లేట్ కలోనియల్ ఇండియా: ప్రాబ్లమ్స్ అండ్ పర్స్పెక్టివ్స్ ఆఫ్ ఎ హిస్టరీ ఫ్రమ్ బిలో' మొదలైన ప్రముఖ గ్రంథాలు ఆయన రచించారు. సుమిత్ సర్కార్ తన భార్య తనికా సర్కార్తో కలిసి 'విమెన్ అండ్ సోషల్ రిఫార్మ్ ఇన్ మోడరన్ ఇండియా: ఎ రీడర్' (2007) మరియు 'క్యాస్ట్ ఇన్ మోడరన్ ఇండియా' (2013) పుస్తకాలకు సహ-సంపాదకత్వం వహించారు.

సుమిత్ సర్కార్ రచనలు వివిధ సామాజిక సమూహాలు, వర్గాలు మరియు ప్రజా ఉద్యమాల అనుభవాల ద్వారా వలసవాదం, జాతీయవాదం మరియు స్వాతంత్ర్య ఉద్యమాన్ని పరిశీలించడంలో ప్రముఖంగా నిలిచాయి. ఆ రకంగా విస్తృత సమూహాలను, సామాజిక పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకొని జాతీయవాదంపై ఆయన చేసిన కృషి అనన్యసామాన్యం. జాతీయవాదం, స్వాతంత్ర్య ఉద్యమ సామాజిక చరిత్రపై సుమిత్ సర్కార్ చేసిన కృషి చరిత్ర పరిశోధకులకు ఎంతగానో దోహదపడుతూనే ఉంది.

మార్క్సిస్ట్ చరిత్రకారుడిగా విస్తృతంగా పేరుగాంచిన సుమిత్ సర్కార్ 'రాజకీయ మార్పుల వెనుక ఉన్న సామాజిక శక్తులపై' ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. ఆ రకంగా ఆయన ఆలోచనల్లో సామాజిక మార్పు చాలా స్పష్టంగా కనిపిస్తుంది. 'ఎస్సెన్స్ ఆఫ్ ఎ లైఫ్‌టైమ్' అనే గ్రంథంలో అణగారిన వర్గాల జీవితాలను సుమిత్ సర్కార్ స్పృశించారు. ఆయన సబాల్టర్న్ స్టడీస్ కలెక్టివ్ వ్యవస్థాపక సభ్యులలో ఒకరుగా కొనసాగారు.

ఆర్థిక వ్యవస్థకు భిన్నంగా సంస్కృతి, భావోద్వేగాలను లోతుగా పరిశోధించే అరుదైన మార్క్సిస్ట్ చరిత్రకారులలో సుమిత్ సర్కార్ ఒకరుగా నిలిచారు. అంతిమంగా ఆయన ఆధునిక భారత చరిత్ర రచనలో నిరుపమాన సేవ చేశారు. ఫాసిస్ట్ శక్తులు సృష్టించే చరిత్ర వక్రీకరణలను ఆయన రచనలు తిప్పికొట్టాయి. సుమిత్ సర్కార్ 2003 లో ఇండియన్ హిస్టరీ అండ్ కల్చర్ సొసైటీ నుండి సరిత్ చటర్జీ మెమోరియల్ అవార్డ్ స్వీకరించారు. 2004 లో పొందిన రవీంద్ర పురస్కారాన్ని ఆయన 2007 లో వెనక్కి ఇచ్చారు.



సుమిత్ సర్కార్ 'అత్యంత దయగల మానవుడు. ఆయన యువత భావాలకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చేవారు'.

అంతిమంగా సుమిత్ సర్కార్ మరణం చారిత్రక పరిశోధనకు మరియు ప్రపంచ ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు. ఈ సందర్భంగా నేను ఆయనకు 'వినమ్ర నివాళులు' అర్పిస్తున్నాను.

**- జె.జె.సి.పి. బాబూరావు**
94933 19690

ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు manamlekhalu@ gmail.com మెయిల్ అడ్రస్‌కు పంపగలరు....
ఈ పేపర్ కోసం ... https://www.manamepaper.com....వెబ్‌సైట్‌లో చూడండి- ఎడిటర్

## జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన మంత్రి మహమ్మద్అజారుద్దీన్



**జగిత్యాల ఆగష్టు 15 ( మనం ప్రతినిధి ):** 80 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జగిత్యాల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో రాష్ట్ర మైనార్టీ సంక్షేమ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొని మువ్వన్నెల జాతీయ పథకాన్ని ఎగుర వేశారు. 80 వ స్వాతంత్ర దినోత్సవవేడుకలను ముందుగా జాతీయ గీతం వందేమాతరం ఆలాపనతో ప్రారంభించారు. అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులకు హ దయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## దేశభక్తి స్ఫూర్తితో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వి. హనుమంతరావు



**కామారెడ్డి, ఆగష్టు 15 (మనం జిల్లా ప్రతినిధి):** దేశభక్తి, జాతీయ స్ఫూర్తి వెల్లివిరిసేలా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజలు, విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. స్టేడియం పరిసరాలు త్రివర్ణ పతాకాలతో కళకళలాడాయి. తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ, అభివృద్ధి సలహాదారు వి. హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రముఖులను కలసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ దేశ స్వాతంత్ర్య సాధనకు త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకోవాలని, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి ప్రగతి ప్రదర్శన₹ల్. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించేలా ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను వి. హనుమంతరావు సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక, అటవీ, విద్య, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, నీటిపారుదల, సమగ్ర శిక్ష అభియాన్ తదితర శాఖల స్టాళ్లను పరిశీలించారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న పథకాలు, సాధించిన ప్రగతిని వివరించారు. ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు. ప్రభుత్వ విధుల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ముఖ్య అతిథి ప్రశంసాపత్రాలను అందజేశారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన పోలీసు సిబ్బందికి మెడల్స్ ప్రదానం చేశారు. స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి వారి త్యాగాలను గుర్తుచేసుకున్నారు.

## దేవాలయంలో దారుణం..

- మైనర్ బాలిక పట్ల అసభ్య ప్రవర్తన
- ఆలయంలో పనిచేసే వ్యక్తే నిందితుడు
- 66 ఏళ్ల వ్యక్తి అరెస్ట్, కేసు నమోదు
- రామచంద్రపురంలో అమానుష ఘటన

**రామచంద్రపురం, ఆగష్టు 15(మనం న్యూస్) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రామచంద్రపురం పట్టణంలోని దేవాలయ ప్రాంగణంలో దారుణమైన ఘటన జరిగింది..మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఆరోపణలపై 66 ఏళ్ల వ్యక్తిని రామచంద్రాపురం పోలీసులు అరెస్ట్ చేశారు. రామచంద్రాపురం పోలీసుల కథనం ప్రకారం ఇందుకు సంబంధించిన వివరాలివి.. ఈనెల 13వ తేదీన రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాస్నగర్ కాలనీలోని ఓ దేవాలయంలో పనిచేస్తున్న వడ్ల సాయన్న అలియాస్ సైలూ అనే వ్యక్తి మైనర్ బాలికతో దేవాలయంలో అసభ్యకర రీతిలో ఉన్నట్లు కొందరు శ్రీనివాస్నగర్ కాలనీ వాసులు గమనించారు. ఈ విషయంపై 14న వారు రామచంద్రాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా నిందితుడిగా గుర్తించిన వడ్ల సాయన్న అలియాస్ సైలూ (66), శ్రీనివాస్నగర్ కాలనీ, రామచంద్రాపురం నివాసిని పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. ఈ ఘటనలో బాధితురాలు మైనర్ బాలిక కావడంతో ఆమెకు సంబంధించిన వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచినట్లు పోలీసులు తెలిపారు.

## కాళేశ్వరంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



- జాతీయ జెండా ఎగురవేసిన సర్పంచ్ మోహన్ రెడ్డి

**మహాదేవపూర్ ఆగష్టు 15 (మనం న్యూస్):** కాళేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుధీర్కుమార్, వార్డు సభ్యులు రాకేష్, మహేష్, రహిమాబేగం, విజయలక్ష్మి, కవిత, ఇమ్రాన్, సంతోష్, రాజశేఖర్తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది, యువత, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులతో పారదర్శకంగా సేవలు



- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల
- సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**కరీంనగర్ ఆగష్టు 15(మనం బ్యూరో):** కరీంనగర్: ప్రజలకు రేషన్ సరుకులను మరింత పారదర్శకంగా, సులభంగా, ఆధునిక సాంకేతికతను వినియోగించి అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సాయంత్రం రేషన్ సరుకులు పొందుతున్న లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు.స్మార్ట్ రేషన్ కార్డులు భవిష్యత్లో అనేక సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఉపయోగపడతాయని మంత్రి పేర్కొన్నారు. మండలాలు, నియోజకవర్గాల పరిధిలో అర్హులైన లబ్ధిదారులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో 1,06,28,092 రేషన్ కార్డులు ఉన్నాయని మంత్రి తెలిపారు. ఈ కార్డుల ద్వారా 3,42,57,109 మంది లబ్ధిదారులకు నెలకు 6 కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు ఏటీఎం కార్డు పరిమాణంలో ఉండే మన్నికైన వాటర్ప్రూఫ్ క్యూఆ కార్డులు అని తెలిపారు. కార్డుపై ప్రత్యేక ఖఖ కోడ్ ఉండటంతో లబ్ధిదారుల వివరాలను సులభంగా గుర్తించడంతో పాటు నకిలీ కార్డులు, డూప్లికేషన్, అక్రమ క్లెయిమ్లకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమమే ప్రజాపాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. వితంతువులు ఒంటరి మహిళలు దివ్యాంగులకు పింఛన్లు అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. అన్ని వర్గాల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించేలా విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నారని తెలిపారు. పిల్లల ఉన్నత విద్యతోనే కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు.

## 2047 నాటికి తెలంగాణను దేశంలో, ప్రపంచంలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యం

- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్



**జగిత్యాల, ఆగష్టు 15 ( మనం ప్రతినిధి ):** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్తో తెలంగాణను దేశంలో, ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. శనివారం 80 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జగిత్యాల పోలీస్ పరేడ్ గ్రౌండ్స్లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతీయ గీతం వందేమాతరం ఆలాపనతో వేడుకలను ప్రారంభించిన అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు, విద్యార్థులకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సంక్షేమ పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసా. జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు 3,53,166 నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతోందని మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో 48,868 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి 87,837 మంది కుటుంబ సభ్యుల పేర్లను కొత్తగా నమోదు చేశామని చెప్పారు.వృద్ధులు, వితంతువులు తదితర 11 కేటగిరీలకు చెందిన 2,18,002 మంది లబ్ధిదారులకు ప్రతి నెల సుమారు రూ.47 కోట్ల పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. అర్హులైన కొత్త లబ్ధిదారులకు ఆగస్టు 15 నుంచి కొత్త చేయూత పింఛన్ల ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభిస్తోందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 14,10,844 గ్యాస్ సిలిండర్లను రూ.500కే సరఫరా చేసి, రూ.44.79 కోట్ల సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం భరించిందని తెలిపారు. 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 2,44,408 సర్వీసులకు రూ.208.26 కోట్లు ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు.

**మహిళా సాధికారతకు పెద్దపీట...**

జిల్లాలో ఇప్పటి వరకు రూ.213.98 కోట్ల వడ్డీ లేని రుణాలు, 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.21.25 కోట్ల వడ్డీ మాఫీ నిధులు అందించామని చెప్పారు. స్త్రీనిధి సంస్థ ద్వారా మహిళలకు రూ.18.20 కోట్ల రుణాలు అందించామని తెలిపారు. రూ.5 కోట్ల నిధులతో జిల్లా సమాఖ్య భవనం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని పెద్దఎత్తున వినియోగించు కుంటున్నారని, ఇప్పటి వరకు జిల్లాలో రూ.305.30 కోట్ల ప్రయోజనం కల్పించామని మంత్రి తెలిపారు.

## నేటి స్వేచ్ఛ వెనుక ఎన్నో త్యాగాలు, పోరాటాలు ఉన్నాయి



- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**జగిత్యాల, ఆగష్టు-15 ( మనం ప్రతినిధి ):** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ జగిత్యాల జిల్లాలోని మూడు ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో, అనంతరం జెడ్పీ కార్యాలయంలో జిల్లా ప్రత్యేక అధికారి హోదాలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కలెక్టరేట్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ₹జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ,₹ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడం వెనుక ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల అపారమైన త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని అన్నారు. ఎన్నో కష్టాలను, అవరోధాలను ఎదుర్కొని, దేశం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని పేర్కొన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం కేవలం హక్కులను అనుభవించడమే కాకుండా బాధ్యతలను నిర్వర్తించాల్సిన బాధ్యతను కూడా మనపై ఉంచిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మరింత బాధ్యతాయుతంగా, నిబద్ధతతో సేవలందించాలని, ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలని సూచించారు. ప్రతి పౌరుడు తన విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ దేశ ప్రగతిలో భాగస్వామి కావాలని కోరారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ముందుకు సాగాలని, స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సరికొత్త నిర్ణయం



- ఆ గ్రామంలో మద్యం అమ్మితే 50,000 జరిమానా

**మంథని,ఆగష్టు 15(మనంన్యూస్):** 80 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకను పురస్కరించుకొని కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమైనది. కన్నాల గ్రామంలో వచ్చే నెల ఒకటో తారీకు నుండి మద్యం అమ్మితే 50,000 జరిమానా కట్టవలసిందిగా శనివారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పాలకవర్గ సభ్యులతో కలిసి సర్పంచ్ గట్టయ్య తీర్మానం చేశారు. ఆ తీర్మానం కాపీని మంథని పోలీస్, ఎక్సైజ్ కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాదె దివ్య సంజీవ్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కృష్ణవేణి, చంద్రు పద్మ, కీర్తన, సంపత్,రజిత,అనిల్, శ్రావణ్, మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి,నాయకులు శ్రీనివాస్,రమేష్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర యూత్ సభ్యులు మహేందర్, సురేష్, వంశీ, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ జెండాకు అవమానం



- జెండా ఆవిష్కరణలో ఆపశృతి
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు
- చర్యల కోసం దేశభక్తుల డిమాండ్

**భూపాలపల్లి ఆగష్టు 15 మనం ప్రతినిధి:** పరాయి పాలనలో మగ్గుతున్న భరతమాత దా స్య శృంకలాలను తెంచేందుకు తెల్లోడి తూటాలకు ఎదురొడ్డి తమ ప్రాణాలను సైతం త్రుణ ప్రాయంగా వదిలిన ఎందరో భరతమాత ముద్దుబిడ్డల త్యాగాల సాక్షిగా సాధించుకున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను 80 సంవత్సరాలుగా దేశం నలుమూలల ఘనంగా జరుపుకుంటున్న వేళ కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా స్వాతంత్ర దినోత్సవ వేల జాతీయ జెండాకు అవమానం జరిగింది. శనివారం నాడు జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను సరిగా ఆవిష్కరించలేకపోయినా సంఘటనలకు జిల్లాలోని ఒక ప్రముఖ తోపాటు, భావి భారత పౌరులను తీర్చిదిద్దే ఒక విద్యాలయం వేదిక అయ్యాయి. జాతీయ జెండాను అవమానించడం ఆ ఆలయంలో అన వాయితీగా మారిందనే చెప్పవచ్చు. గతంలో కూడా ఆలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించే సమయంలో అపశృతి చోటు చేసుకోవడంతో ఆలయంలో పనిచేసే సిబ్బంది జెండా గద్దె పైకి ఎక్కి జెండాను సవరించిన సంఘటన పలు విమర్శలకు దారితీయగా, నేడు సాక్షాత్తు ఆలయ అధికారి జాతీయ జెండాను సరిగా ఆవిష్కరించలేక అవమానపరిచిన సంఘటన చోటు చేసుకుంది. ఇదిలా ఉంటే నిత్యం విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే సరస్వతీ నిలయం లాంటి పాఠశాలలో కూడా ఉపాధ్యాయులు జాతీయ జెండాను అవమానపరిచారు. జాతీయ జెండా చిక్కుముడులు పడి మొరాయించడంతో జెండాను దించి చిక్కుముళ్లను సవరించి మరలా జెండా ఆవిష్కరించారు. ఈ రెండు సంఘటనలను గమనించిన పలువురు దేశభక్తులు యువజన సంఘాల నాయకులు ఈ సంఘటనలకు బాధ్యులైన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు.

## మంగపేటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మంగపేట, ఆగష్టు15, మనం ప్రతినిధి:** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షుడు రావుల జానకిరావు ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాకు వందనం చేసి దేశభక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో ములుగు జిల్లా బీజేవైఎం జిల్లా కార్యదర్శి కట్టుకోజు ప్రశాంత్ చారి, ములుగు జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెల్లా రాంకీ, సీనియర్ నాయకుడు యర్రంగాని వీరన్ కుమార్, ఉపాధ్యక్షుడు రామగాని నరేందర్ పాల్గొన్నారు. అలాగే మండల బీజేపీ ప్రధాన కార్యదర్శులు నిడదవోలు శ్రీనివాసరావు, బడే జగన్మోహన్, కార్యదర్శులు గుండారపు రోహిత్ కుమార్, మేనుగు తిరుపతి, బూత్ అధ్యక్షులు ఎడ్ల సాయి, మూలి భీమారావుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు ములుగు సర్వాంగ సుందరం

- రూ.16,007 కోట్ల రహదారి అభివృద్ధికి ములుగు నుంచి శ్రీకారం
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

**మేడారం, ఆగష్టు 15, మనం ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం ములుగు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో మేడారం నుంచి ములుగు వరకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించనున్న మేడారం, ములుగు ప్రాంతాల్లో జరుగుతున్న తుది ఏర్పాట్లను శనివారం మంత్రి సీతక్క,మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తో కలిసి పరిశీలించారు.ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిప్యాడ్, గట్టమ్మ సమీపంలోని పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధి పైలాన్, నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, అభివృద్ధి పనుల పైలాన్ ప్రాంతాలను, మేడారం వనదేవతల ప్రాంగణం, హెలిప్యాడ్, ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గాలు, చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ ప్రాంతం, ప్యూరిఫైయర్ వాటర్ ప్లాంట్, పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రతి ప్రాంతంలో భద్రత, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, బారికేడింగ్ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**మంథని ఆగష్టు15 (మనం న్యూస్):** హైదరాబాద్ బిహెచ్ ఈఎల్ లోని అవధూత దత్త పీఠం వారి శ్రీ కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యవర్గం తరపున ట్రస్టీ రాజవరం శచీంద్ర, ఆలయ మేనేజర్ వాసు,తదితర కార్యవర్గ సభ్యులు దుద్దిళ్ల శ్రీను బాబు ఘన స్వాగతం పలికారు.

## ఏటూరునాగారంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ కాకులమర్రి శ్రీలత



**ఏటూరనాగారం ,ఆగష్టు 15, మనం ప్రతినిధి:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కాకులమర్రి శ్రీలత ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాలు, ప్రాణ బలిదానాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఏటూరునాగారం గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం దేశ ప్రజలకు, ఏటూరునాగారం గ్రామ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, యువతకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మనం Manam



పేదల సంక్షేమమే
ప్రజా ప్రభుత్వ లక్ష్యం
స్మార్ట్ రేషన్ కార్డులు
పంపిణీ చేసిన ముఖ్యమంత్రి

# రేషన్ కార్డు కేవలం కాగితం కాదు..
# పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవం





సంగారెడ్డి, ఆగస్టు 15 మనం ప్రతినిధి: స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఒక కాగితం కాదని, పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవానికి ప్రతీక అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం సంగారెడ్డి లోని అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్ లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు నిత్యావసర సరుకులు అందించేందుకు రేషన్ షాపులను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ కార్యక్రమాలపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని, అయితే పేదల సంక్షేమం కోసం గతంలో వారు ఏం చేశారో ప్రజలు ఆలోచించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని గతంలో విమర్శలు చేసిన వారు ఇప్పుడు వాస్తవాలను చూడాలని అన్నారు. రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. సన్నధాన్యం సాగును ప్రోత్సహించేందుకు క్వింటాల్కు రూ.500/- బోనస్ అందిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా మొత్తాన్ని పెంచి ఏడాదికి రూ.12 వేల చొప్పున అందిస్తున్నామని, ఇప్పటివరకు రూ.36 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.21 వేల కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గత 32 నెలల్లో రైతులు పండించిన ధాన్యానికి సంబంధించి రూ.90 వేల కోట్లను రైతుల ఖాతాలకు బదిలీ చేశామని చెప్పారు. రెండున్నరేళ్లలో రైతుల కోసం మొత్తం రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు,డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పేరుతో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలకు భిన్నంగా తమ ప్రభుత్వం రెండేళ్లలో సుమారు 7 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతోందని, ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం తెలంగాణలో ఉండకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులకు పెన్షన్లు అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని, అర్హత ఉన్న వారికి పెన్షన్లు అందిస్తామని చెప్పారు. రెండున్నరేళ్లలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, మరో 10 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి ఆరు నెలలకు ఉద్యోగ ఖాళీలను గుర్తించి భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరుద్యోగ యువత మాయమాటలకు లోనుకాకుండా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం వైపు నడిపిస్తూ ముందుకు సాగుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజల ఆశీర్వాదం తమ ప్రభుత్వానికి కొనసాగాలని కోరారు. సంగారెడ్డిలో జగ్గారెడ్డి పోటీ చేయాలా వద్దా అన్నది ఆయన ఒక్కరి నిర్ణయం కాదని, కాంగ్రెస్ అగ్ర నాయకత్వం నిర్ణయిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. రాహుల్ గాంధీతో జగ్గారెడ్డికి ఉన్న అనుబంధాన్ని రాముడు-హనుమంతుడి సంబంధంతో పోల్చారు. ఎన్నికల్లో ఓడిపోయి నప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల కోసం పనిచేస్తున్న జగ్గారెడ్డి వంటి నాయకుడు ప్రజా జీవితంలో ఉండాల్సిన అవసరం ఉందని, ఆయనకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ 1980లో మెదక్ జిల్లా ప్రజలు ఇందిరాగాంధీకి బ్రహ్మరథం పట్టారని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు పునాది పడిందన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు కల్పించడంలో ఇందిరాగాంధీ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. మహిళా సాధికారతలో భాగంగా కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్య, వైద్య రంగాల్లో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని చెప్పారు. సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రిని మంత్రి కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ ముందుకు సాగిందని, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. తెలంగాణను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయాలన్న దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15 తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోతుందని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని, ప్రస్తుత ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు అందించేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 3.42 కోట్ల మంది లబ్ధిదారులకు 1.06 కోట్ల రేషన్ కార్డులు అందిస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డులోని ప్రతి కుటుంబ సభ్యునికి నెలకు 6 కిలోల చొప్పున ఉచితంగా నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డు మంజూరు ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నధాన్యం పండించే రైతులను ప్రోత్సహించేందుకు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సన్నధాన్యానికి బోనస్ చెల్లిస్తూ రైతులను ఆదుకుంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని తెలిపారు. టామ్కామ్ వంటి సంస్థల ద్వారా నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కార్, శాసనసభ్యులు సంజీవరెడ్డి, నవీన్ యాదవ్, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ మంత్రి ఏ. చంద్రశేఖర్, మాజీ శాసనసభ్యులు జయప్రకాశ్ రెడ్డి, నిర్మల జగ్గారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## సమరయోధుల త్యాగంతోని స్వేచ్ఛకు పునాది



- స్వేచ్ఛ సామాజిక న్యాయం ప్రజలందరికీ అందాలన్నదే ప్రజాపాలన లక్ష్యం
- వర్షాభావ పరిస్థితుల వల్ల ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి
- సిద్దిపేటలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
- పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్, తదితర ప్రముఖులు



సిద్దిపేట, ఆగస్టు 15 (మనం ప్రతినిధి): దేశం కోసం ప్రాణాలను అర్పించిన వీరుల త్యాగమే మన స్వేచ్ఛకు పునాదని మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ప్రగతికి మన వంతు కృషి చేద్దామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో శనివారం జరిగాయి. ఈ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా కలెక్టర్ హేమావతి, సి పి రష్మీ పెరుమాళ్, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా అధికారులు, విద్యార్థులు, మహిళలు, ప్రముఖులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజాపాలన, పారదర్శక పాలనలో స్వేచ్ఛా, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేయాలని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా గ్రామ స్థాయి వరకు విస్తృత అవగాహన కల్పించడం కొరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను నిర్వహించడం జరిగిందన్నారు.

### ₹వ్యవసాయ శాఖ

జిల్లాలో అత్యధికంగా సాగు అయ్యే పంట వరి కాగా సాధారణంగా జిల్లాలో సుమారు 1,93,500 ఎకరాల్లో వానాకాలం సీజన్ లో వరి సాగు జరుగుతుందన్నారు. ఎల్-నినో ప్రభావంతో వర్ష భావ పరిస్థితులు ఏర్పడి ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో నిండని విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, వరి పంటకు బదులుగా తక్కువ నీటి వినియోగం, తక్కువ కాలంలో పూర్తయ్యే ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు మంత్రి సూచించారు. రైతు భరోసా పథకంలో ప్రతి ఎకరాకు రూ.6000/- చొప్పున 3 లక్షల 25 వేల మంది రైతులకు మొత్తం రూ.1476 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 3,104 మంది రైతు కుటుంబాలకు మొత్తం రూ. 155 కోట్లు రైతు బీమా చెల్లించాలన్నారు. జిల్లాలో మధ్య మానేరు నుండి మల్లన్న సాగర్ జలాశయాా వరకు అదనపు టి.ఎం.సి పనులు నాలుగు ప్యాకేజ్లు గా విభజించి రూ 14,402 కోట్ల తో చేపట్టడం జరిగింది. అట్టి పనులు పురోగతిలో ఉన్నాయి. జలాశయం 8.230 టి.ఎం.సి.ల సామర్థ్యంతో 1,06,000 ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో నిర్మించబడగా, ప్రధాన కాలువల పనులు 56% పూర్తయ్యాయి. గౌరవెల్లి నుండి గండిపల్లి వరకు 1 టి.ఎం.సి. సామర్థ్యంతో చేపట్టిన ఎత్తిపోతల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.

### ఉద్యాన శాఖ

జిల్లాలో ఇప్పటి వరక 15,820 ఎకరాలలో 4785 మంది రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారు. 2026-27 సంవత్సరానికి లక్ష్యం 4,000 ఎకరాలకు గాను ఇప్పటి వరకు 1,550 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. 300 కోట్ల రూపాయలతో నర్మేట లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. పట్టు పరిశ్రమ శాఖ రైతులకు అత్యధిక ఆదాయాన్ని సమకూర్చేది పట్టు పరిశ్రమ. పట్టు ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. 2025-26 సంవత్సరంలో 10 మంది పట్టు రైతులకు పట్టు పురుగుల పెంపకపు గదుల నిర్మాణానికి సబ్సిడీ కింద రూ.3 లక్షల 77 వేలు చెల్లించడం జరిగిందన్నారు.

## పటాన్ చెరులో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు




- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- జాతీయ జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే జీఎంఆర్
- అందరి సహకారంతో అభివృద్ధిలో అగ్రగామిగా పటాన్ చెరు నియోజకవర్గం

పటాన్ చెరు, ఆగస్టు 15(మనం న్యూస్) : ప్రజల సహకారం..సమష్టి కృషితో పటాన్చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం, ఎంపీడీవో, ఎమ్మార్వో, వివిధ సంక్షేమ సంఘాల కార్యాలయాలతో పాటు, మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన పంద్రాగస్టు వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక, మార్చ్ ఫాస్ట్ కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ..మినీ ఇండియాగా పేరుందిన పటాన్ చెరులో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించేలా పటాన్ చెరులో ప్రాథమిక పాఠశాల నుండి పీజీ కళాశాల వరకు ఆంగ్లం, తెలుగు మాధ్యమాల్లో విద్యను అందించడం జరుగుతుందన్నారు. విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

## ఉద్యాన రంగం గ్రీహియంగా అభివృద్ధి చెందింది



ములుగు,ఆగస్టు15(మనంన్యూస్ః నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఉద్యాన పంటల అభివృద్ధికి శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం రోడ్ మ్యాప్ రూపొందించి రైతులకు చేరవేస్తుందని ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డా,దండరాజిరెడ్డి పేర్కొన్నారు.శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో శనివారం 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపకులపతి రాజు రెడ్డి మాట్లాడుతూ 80 సంవత్సరాలలో దేశం అన్ని రంగాలలో విశేష ప్రగతి సాధించిందని,ముఖ్యంగా ఉద్యాన రంగంలో అభివృద్ధి గ్రీహియంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు.ఉద్యాన విశ్వవిద్యాలయ విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి ద్వారా ప్రారంభించేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని,రాష్ట్రంలో 12.46 లక్షలు ఎకరాల ఉద్యాన పంటల విస్తీర్ణంలో,41.04 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి,5.28 లక్షల మంది రైతులు పంటలు సాగు చేస్తున్నారని అన్నారు.విస్తృతమైన వనరుల ఆధారంగా విద్యార్థులు హార్టికల్చర్-టెక్,ఫుడ్ ప్రాసెసింగ్,అర్బికల్చర్-పిన్ టెక్,వ్యాపారాల్లో కొత్త వ్యాపార నమూనాలను అభివృద్ధి చేయడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ప్రతి రూపాయి పెట్టుబడికి ఉద్యాన పంటలు వ్యవసాయ పంటల కంటే 3.5 రేట్ల అధిక లాభాలను ఇస్తున్నాయని,ఈ అవకాశాలను వినియోగించి విద్యార్థులు రైతాంగానికి సేవ చేస్తూ తెలంగాణను ఉద్యాన స్టార్టప్ హబ్ గా నిలపెట్టే శక్తి కలిగి ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా, భగవాన్, డీన్ డా,చినా,డా,సురేష్ కుమార్,డా, శ్రీనివాసన్, డా,అనిత కుమారి,డా విజయ, నాగేశ్వర్ రెడ్డి, బోధన, ఔట్సోర్సింగ్, కాంటాక్ట్ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాచగిరి సూపరిండెంట్ సుధాకర్‌కు ఉత్తమ సేవ పరిష్కారం



వర్గల్ ఆగస్టు 15 (మనం న్యూస్): నాచగిరి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో విధులు నిర్వహిస్తున్న సూపరిండెంట్ సుధాకర్ గౌడ్ కు విధులలో ఉత్తమ సేవలు అందించినందున రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ హైమావతి చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు. దీంతో నాచగిరి లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం అర్చకులతోపాటు ఆలయ కార్య నిర్వహణ అధికారి రంగాచారి, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## కిరాణా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



గజ్వేల్ ఆగస్టు 15 మనం న్యూస్: గజ్వేల్ పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం కిరాణా అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి కిరాణా అసోసియేషన్ సభ్యులతో కలిసి కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు అనంతరం అందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి, భారతావనికి వందనం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరు సత్యనారాయణ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. వ్యాపార రంగంలో ఉంటూనే సామాజిక బాధ్యతగా ప్రతి ఏటా స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఇంత ఘనంగా నిర్వహిస్తున్న కిరాణా అసోసియేషన్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి మాట్లాడుతూ వర్తక, వ్యాపారులు ఎల్లప్పుడూ సమాజ శ్రేయస్సును కాంక్షిస్తారని, దేశ భక్తిని చాటుకోవడంలో గజ్వేల్ కిరాణా అసోసియేషన్ ఎప్పుడూ ముందే ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దూపకుంట మెట్రములు, తోట బిక్షపతి మరియాల లింగం, మరియాల శ్రీనివాస్, దారా రామచంద్రం, తుడుపునూరి రాజు, సిద్ధి రామచంద్రం, అయిత సత్యం, కిరాణా అసోసియేషన్ సభ్యులు ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యం





## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం జిల్లాలో 2,45,213 మంది లబ్ధిదారులకు**

**రూ.57.05 కోట్ల సబ్సిడీతో 18,69,122 గ్యాస్ సిలిండర్లు**

**మొదటి విడత 16,243 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**మున్నేరు వరదల నియంత్రణకు రూ.525.36 కోట్లతో రక్షణ గోడ**

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి**

**విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ శాఖల శకటాలు ప్రత్యేక ఆకర్షణ**

**ఖమ్మం, ఆగస్టు 15(మనం బ్యూరో):** 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పోలీస్ కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే మహత్తరలక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

### రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రైతు భరోసా పథకం ద్వారా జిల్లాలో 3,41,913 మంది రైతులకు రూ.427.97 కోట్లు, పంట రుణమాఫీ క్రింద 1,31,760 మంది రైతులకు రూ.912.10 కోట్లు, రైతు బీమా ద్వారా 803 మంది రైతు కుటుంబాలకు రూ.40.15 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. అదేవిధంగా 44,568 మంది రైతుల నుంచి రూ.681.49 కోట్ల విలువైన 2,83,956.397 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేశామని చెప్పారు. యాసంగి 2025-26లో 20,085 మంది రైతుల నుంచి 14,62,411.60 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.346.82 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా చెల్లించామని తెలిపారు. జిల్లాలోని 129 రైతు వేదికలు, 62 వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ద్వారా ప్రత్యామ్నాయ పంటలు, ప్రకృతి వ్యవసాయం, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన సాగు పద్ధతులపై రైతులకు నిరంతర శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3,098 ఎకరాల్లో కొత్తగా ఆయిల్పామ్ సాగు చేపట్టేందుకు రూ.29.37 కోట్ల రాయితీ అందించామని, సూక్ష్మ నీటి సేద్య పథకం క్రింద 3,082 ఎకరాల్లో డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవస్థలు ఏర్పాటు చేసి రూ.7.37 కోట్ల రాయితీ అందించామని తెలిపారు.

### విద్యారంగంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానం

సెంట్రలైజ్డ్ మెకనైజ్డ్ కిచెన్ వ్యవస్థను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకుల, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాలో బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో 66 వేల 882 మంది విద్యార్థుల నమోదు జరిగిందని తెలిపారు. ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉండగా, పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్లో 5వ స్థానంలో ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి రూ.200 కోట్ల వ్యయంతో మొత్తం 5 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని చెప్పారు. వైరా నియోజక వర్గంలోని ఏన్కూర్, సత్తుపల్లి నియోజక వర్గంలోని తల్లాడ, పాలేరు నియోజక వర్గంలోని తిరుమలాయపాలెం, మధిర నియోజక వర్గంలోని సిరిపురంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని చెప్పారు.మధిరలో నూతనంగా మంజూరైన ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ అనుమతులు లభించాయని, ప్రస్తుత సంవత్సరం పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

### ఆకట్టుకున్న ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా శకటాలను ఏర్పాటు చేశాయి. హౌసింగ్ శాఖ, పౌర సరఫరాల శాఖ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, డిఆర్డిఏ., రవాణా శాఖ, అటవీ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా రూపొందించిన శకటాలను పరిశీలించి సంబంధిత అధికారులను అభినందించారు. అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి ఆయా శాఖలు అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విశిష్ట సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ఉప ముఖ్యమంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, పోలీసు, స్వాతంత్ర్య సమర యోధులు, వారి కుటుంబ సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులతో సంక్షేమ పథకాల భరోసా..

**1.06 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ**

**స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ చేసిన ఉప ముఖ్యమంత్రి**



**ఖమ్మం, ఆగస్టు 15(మనం బ్యూరో):** స్మార్ట్ రేషన్ కార్డులతో పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల భరోసా లభిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఖమ్మం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం రాష్ట్రంలోని పౌరులకు రేషన్ కార్డుల ద్వారా కొత్తగా అదనంగా డిజిటల్ కార్డులను అందజేసి ఎటువంటి ఆహార కొరత లేకుండా ప్రజలకందరికీ అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 1,06,28,092 కుటుంబాలకు రేషన్ కార్డులు అందిస్తున్నామని, 3.42 కోట్లకు పైగా లబ్ధిదారులకు నెలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. మార్కెట్లో కిలో సన్నబియ్యం ధర రూ.55 వరకు ఉన్నప్పటికీ పూర్తి ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తూ పేదలకు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సన్నబియ్యం పంపిణీ చేయకుండా దొడ్డు బియ్యం మాత్రమే పంపిణీ చేశారని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి కొత్త లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా పేద కుటుంబాలకు అన్ని సంక్షేమ పథకాలకు అర్హత కల్పించే ముఖ్యమైన ఆధారమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని, కొత్త రేషన్ కార్డు పొందిన కుటుంబాలు కూడా ఆరోగ్యశ్రీ ప్రయోజనం పొందుతాయని అన్నారు. రేషన్ కార్డుల ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 62 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి సుమారు 2 లక్షల మందికి ప్రయోజనం కల్పించామని తెలిపారు. జిల్లాలో మొత్తం 4,72,267 రేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. సన్నబియ్యం పంపిణీ విజయవంతంగా కొనసాగుతోందని,ప్రస్తుతం ప్రతి కుటుంబానికి నెలకు సుమారు రూ.2,500 నుంచి రూ.3,000 వరకు ఆదా అవుతోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీ మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఉప ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

**రైతు సంక్షేమం నుంచి యువత ఉపాధి వరకు...**

# సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం

**వ్యవసాయ,మార్కెటింగ్, సహకార,చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 15 (మనంప్రతినిధి):** నా తెలంగాణ కోటి రతనాల వీణ అని మహాకవి దాశరథి అభివర్ణించిన తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతోందని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార,చేనేత మరియు జౌళి శాఖల మంత్రి తుమ్మల తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి ప్రసంగించారు. రైతు సంక్షేమం నుంచి యువత ఉపాధి వరకు మహిళా సాధికారత నుంచి పేదల సంక్షేమం వరకు విద్య నుంచి వైద్యం వరకు సాగునీటి నుంచి పారిశ్రామిక అభివృద్ధి వరకు ప్రతి రంగంలోనూ ప్రభుత్వం గొప్ప లక్ష్యాలతో, ఉన్నత ఆశయాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి ఉద్ఘాటించారు.

### భద్రాద్రి కొత్తగూడెం – చరిత్ర, ప్రకృతి, పోరాటం, పరిశ్రమల సమ్మేళనం..

సీతా రాములు నడయాడిన పవిత్ర నేల ఈ జిల్లా అని, భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయం, పర్ణశాల, గోదావరి, కిన్నెరసాని నదులు మన జిల్లాకు ప్రత్యేక గుర్తింపు కలిగి ఉందని, సింగరేణి, కేటీపీఎస్, హెవీ వాటర్ ప్లాంట్, ఐటీసీ వంటి పెద్ద సంస్థలు, అపారమైన ఖనిజ సంపద, గొప్ప ఆదివాసీ సంస్కృతి మన జిల్లా ప్రత్యేకతగా ఉన్నాయని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ జిల్లాను వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, వైద్యం, ఆదివాసీ సంక్షేమం, అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మన ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ముఖ్యంగా ఉభయ జిల్లాల రైతులకు సాగునీరు అందించే సీతారామ ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఈ ప్రాజెక్ట్ ప్రధాన కాలువ మరియు మూడు పంపుహౌస్ ల పనులు పూర్తయ్యాయి. ఏన్కూర్ లింక్ కెనాల్ ద్వారా 1 లక్షా 11 వేల 818 ఎకరాల నాగార్జునసాగర్ ఆయకట్టుకు నీరు అందించామని గుర్తు చేశారు.

అదేవిధంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ముఖ్యంగా మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం అలుపెరుగకుండా పనిచేస్తున్న ఎస్పీకి, పోలీసు అధికారులు, సిబ్బంది అందరికీ జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డి ఆర్ డి ఓ విద్యాచందన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల హామీని నిలబెట్టుకున్న ఎంఎల్ఏ

**ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**



**దమ్మపేట, ఆగస్టు 15(మనం న్యూస్):** గత పాలకులకు తన బాధను చెప్పుకున్న కూడా విస్మరించారని, మీరైనా నన్ను ఆదుకోగలరు అని 2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో ప్రస్తుత ఎంఎల్ఏ, అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినారాయణ ఎదుట దమ్మపేటలోని మాదాల గంగా భవాని వాపోయింది. తప్పకుండా ఆదుకుంటానని ఆదినారాయణ హామీ ఇచ్చారు. అందులో భాగంగా గంగా భవానికి స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బ్యాటరీ త్రీచక్ర వాహనాన్ని ఎంఎల్ఏ అందించారు. ఈ సందర్భంగా గంగాభవాని ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులు చాలా ఆనందపడ్డారు. ఇది ఒక ప్రజానాయకుడు ప్రజల మనిషి ప్రజల చేత ప్రజల కోసం ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధి ఎమ్మెల్యే జారే ఆదినారాయణకి మాత్రమే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కక్కిరాల రమేష్, సర్పంచ్ పగడాల రమాదేవి, రాంబాబు, చిన్నశెట్టి యుగంధర్, చిన్న శెట్టి చిట్టిబాబు, చిన్న శెట్టి గోపి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులను వదలొద్దు.. అనర్హులకు ఉచితాలు ఇవ్వొద్దు

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**అర్హత లేని వారు రేషన్ కార్డులను ప్రభుత్వానికి తిరిగి అందించాలి**

**ఐదు నియోజకవర్గాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమష్టిగా పనిచేయాలి**

**స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన మంత్రి**

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 15 (మనం ప్రతినిధి):** అర్హులైన పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అర్హులను వదలొద్దని, అనర్హులకు ఉచిత సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించవద్దని సూచించారు. రాష్ట్రంలో పేదవాడు ఆకలితో ఉండకూడదని, ఆకలి అనే మాట వినిపించకూడదనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఆహార భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ గణేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ఆహార భద్రతలో భాగంగా అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు అందిస్తూ కుటుంబంలోని ప్రతి సభ్యునికి నెలకు ఆరు కిలోల చొప్పున ఉచితంగా బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అదనపు వ్యయం చేస్తున్నప్పటికీ నిజమైన పేదల కడుపు నింపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఉచిత సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన పేదలకే చేరాలని, అర్హత లేని వారు వాటిని పొందకుండా నిజమైన లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆహార భద్రత కార్డులు కలిగి ఉండి, ప్రస్తుతం అర్హత లేని వారు తమ రేషన్ కార్డులను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా తిరిగి అందించాలని మంత్రి కోరారు. అనర్హులు తమ కార్డులను ప్రభుత్వానికి రిటర్న్ చేయడం ద్వారా ఆ కార్డుల ద్వారా అందే ఆహార భద్రత ప్రయోజనాలు నిజమైన పేద కుటుంబాలకు చేరే అవకాశం కలుగుతుందని అన్నారు. అర్హత లేని వారు ప్రభుత్వ ప్రయోజనాలు పొందడం వల్ల నిజమైన పేదలకు అన్యాయం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించి అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందేలా సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాల ద్వారా కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించుకోవడంతో పాటు, పిల్లలను ఉన్నత విద్య చదివించి మంచి ఉద్యోగాలు సాధించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని మంత్రి అన్నారు. అనంతరం మంత్రి చేతుల మీదగా లబ్ధిదారులకు నియోజకవర్గాల వారీగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కొత్తగూడెం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మధ్యాహ్నం శాఖ అధికారి కిషోర్ బాబు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# సింగరేణిని అభివృద్ధి బాట పట్టిద్దాం..

**స్టేడియంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**ఉత్తమ ఉద్యోగులకు కార్మికులకు సన్మానం**



**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 14(మనం న్యూస్):** సింగరేణి కాలరీస్ కంపెనీ అభివృద్ధికి అందరి సహకారం అవసరమని అందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేస్తూ సింగరేణి సంస్థను మరింత అభివృద్ధి బాట పట్టిద్దామని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి పిలుపునిచ్చారు. కొత్తగూడెం సింగరేణి ప్రకాశం స్టేడియంలో కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు చైర్మన్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగించారు. సింగరేణి సంస్థ అభివృద్ధి విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవతో తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్కు మైనింగ్ లీజు అనుమతులు కూడా సాధించగలిగామన్నారు. ఈ బ్లాక్ లో సుమారు 340 మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉండగా దాదాపు 40 సంవత్సరాల పాటు మైనింగ్ కార్యకలాపాలు కొనసాగించే అవకాశం ఉందన్నారు. ఈ బ్లాక్ను సాధించడం ద్వారా భూపాలపల్లి ఏరియాకు సుస్థిర భవిష్యత్ లభిస్తుందని పేర్కొన్నారు. రామగుండం రీజియన్కు ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. స్థానికులకు వేల సంఖ్యలో ఉపాధి అభివృద్ధికి అవకాశాలు ఉంటాయన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ చొరవతో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మణుగూరు పీకే ఓసీ-2 డ్సిప్డ్ బ్లాక్ను కూడా వేలం ద్వారా పొందగలిగామన్నారు. ఈ గనిలో 120 మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉండగా మరో 20 ఏళ్ల పాటు మైనింగ్ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. మణుగూరు ఏరియా భవిష్యత్ను కాపాడటంలో ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. సింగరేణి అభివృద్ధి విస్తరణ పటిష్టత కోసం నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ సంస్థకు దిశానిర్దేశం చేస్తున్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణ చర్యలను కూడా చేపడుతుందన్నారు.ఎందరో మహానుభావుల త్యాగాలు పోరాటాల ఫలితంగా మన దేశం స్వతంత్రాన్ని సాధించిందన్నారు. మహనీయుల త్యాగాలు మరువలేనివని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు, జిఎంలు, ఏజీఎంలు, వివిధ డిపార్ట్మెంట్ల ఉద్యోగులు కార్మికులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మనం Manam Mahabubnagar
మహబూబ్ నగర్

# వెయ్యి కోట్లు ఇచ్చిన జగ్గారెడ్డి లాంటి నాయకుడు మనకు దొరకడు

- సంగారెడ్డి సభలో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- జగ్గారెడ్డి ఎక్కడ పోటీ చేయాలో రాహుల్ గాంధీ నిర్ణయిస్తాడు



**సంగారెడ్డి ఆగస్టు 15 మనం న్యూస్ ప్రతినిధి :** ప్రజా నాయకుడు ప్రజల మనిషి జగ్గారెడ్డి అని 1000 కోట్లు ఇచ్చిన ఇలాంటి నాయకుడు మనకు దొరకడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం నాడు సంగారెడ్డి లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలు కార్యక్రమాని లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గారెడ్డి ఈ మధ్యకాలంలో పదేపదే సంగారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేయనని చెప్పడం నా దృష్టికి వచ్చిందని జగ్గారెడ్డి ప్రజల మనిషిని పదవి లేకున్నా నిరంతరం ప్రజల కోసమే పని చేస్తూ కుటుంబ సభ్యులకు సైతం దూరంగా ఉంటూ కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్న జగ్గారెడ్డి ప్రజాక్షేత్రంలో ఉండాలని ఆయన అన్నారు. జగ్గారెడ్డి ఇక్కడ పోటీ చేయాలో నిర్ణయించేది రాహుల్ గాంధీ అని అన్నారు. రాహుల్ గాంధీ మాటను తూచా తప్పకుండా పాటించే నాయకుడు జగ్గారెడ్డి అని అన్నారు . సంగారెడ్డి నియోజకవర్గంలో జగ్గారెడ్డి ఓడ కొట్టుకున్న మీరందరూ దురదృష్టవంతులే అని మరొక రకంగా అదృష్టవంతులు కూడా మీరేనని అన్నారు నేను పోటీ చేయనని ఇంకొక్కసారి అనొద్దని జగ్గన్నకి సూచించారు జగ్గారెడ్డి ఎక్కడ నుండి పోటీ చేయాలి అనేది అది రాహుల్ గాంధీ చూసుకుంటారని తెలిపారు

# విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

**కాటారం, ఆగష్టు15(మనం న్యూస్):** కాటారం మండలం ధన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ్, పలువురు దాతల సహకారంతో విద్యార్థులకు నగదుతో పాటు బహుమతులు పంపిణీ చేశారు. కోరుకొప్పుల మనస్విని పదవ తరగతిలో 535 మార్కులు సాధించగా రూ.5 వేలు, బూతుకూరి రక్షిత 519 మార్కులు పొందగ రూ.3 వేలు నగదును గ్రామ సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ అందజేశారు. స్థానిక ప్రధానోపాధ్యాయులు సునిల్ కుమార్ ఒక్కక్కరికి రూ.2000 చొప్పున ప్రోత్సాహక బహమతిగా ఇచ్చారు. గ్రామస్థులు వీరగోని పెంటయ్య రిటైర్డ్ ఎంఈఓ ఆయన తండ్రి నర్సయ్య జ్ఞాపకార్థం 6వ తరగతి నుంచి 10వ తరగతి చదువుచున్న విద్యార్థులకు ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.1000, ద్వితీయ స్థానంలో ఉన్నవారికి రూ.700 చొప్పున నగదు ప్రోత్సాహం అందజేశారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఒక్కక్కరికి రూ. 300 నగదు ప్రోత్సాహకాలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో పాటు పాఠశాల కమిటీ చేర్మెన్లు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజబాబు, వెంకటేశ్వర్లు, శరత్ బాబు, లక్ష్మయ్య, సంధ్య, సీఆర్పీ శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాములు గణపతి నాయక్ గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.



హంస హోమియోపతి వైద్య కళాశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ హోమియోపతి మెడికల్ కాలేజీ పూర్వ ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ డా. ప్రవీణ్ కుమార్ హాజరై జెండా ఆవిష్కరించారు. ఆ తరువాత మెడికల్ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు

# రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



- కాటారంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కాటారం, ఆగష్టు15(మనం న్యూస్): 80వ** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గ్రామాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. కాటారం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు, పోలీస్ స్టేషన్లో డిఎస్పి సూర్యనారాయణ, సీఐ నాగార్జున రావు, ఎస్ఐ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాబు, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ పంతకాని తిరుమల, పాక్స్ కార్యాలయంలో చైర్మన్ ప్రశాంత్, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ కార్యాలయాల్లో మండల అధ్యక్షులు తెప్పెల దేవేందర్ రెడ్డి, జోడు శ్రీనివాస్, పాగె రంజిత్, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్ లు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, కిరాణా వార్తక సంఘం, స్వచ్ఛంద సంస్థలు, ప్రయివేటు సంస్థల్లో నిర్వాహకులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఆదర్శ, వివేకానంద పాఠశాలల్లో మహనీయుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఆయా పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహనీయుల సేవలను స్మరించుకోవాలి



- ఎస్పీ సంకీర్త్

**భూపాలపల్లి ఆగస్టు 15 మనం ప్రతినిధి:** భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్పీ సంకీర్త్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకోవాలని, వారి త్యాగాల స్ఫూర్తితో దేశ సేవకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు.పోలీసు శాఖ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక బాధ్యతలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ప్రజలతో మరింత సన్నిహితంగా ఉంటూ, వారి సమస్యలను గౌరవంగా విని, చట్టపరంగా వేగంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ గారు ప్రశంసా పత్రాలను అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ మిఠాయిలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, ఏవో ఫర్హానా, ఆర్ఐ లు, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యానికి పత్రికా స్వేచ్ఛే వెన్నెముక

- నల్లబెల్లిలో ఫైవ్ స్టార్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**నల్లబెల్లి, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లబెల్లి మండల కేంద్రంలోని ఫైవ్ స్టార్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చాంద్ పాషా త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలాపించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా రంగం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పాత్రికేయులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి జంగిలి రాజు, గౌరవ అధ్యక్షుడు బండారి భాస్కర్, కార్యవర్గ సభ్యులు గుండెకారి మోహన్రావు, మామిండ్ల వీరారెడ్డి, అత్తి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి – సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

80వ స్వాతంత్ర్య దినోఅభివృద్ధి,త్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి



**భూపాలపల్లి ఆగస్టు 15 మనం ప్రతినిధి:** అభివృద్ధి సంక్షేమం ప్రజా ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యాలని ప్రభుత్వ విప్ ఎన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ముందుగా ప్రాంగణానికి చేరుకున్న విప్ కు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. వారి పోరాటాలు, త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యతనిస్తూ, సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ తెలంగాణను విశ్వవేదికపై సగర్వంగా నిలబెట్టేందుకు కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ తెలిపారు. భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని 223 గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి 53,763 దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులకు భూ పట్టాలు జారీ చేస్తున్నామని తెలిపారు. భూముల రీ-సర్వే కోసం 70 గ్రామాలను ఎంపిక చేయగా, 7 మండలాల్లోని 15 గ్రామాల్లో రీ-సర్వే పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం చేశామని, పేదరికమే ప్రామాణికంగా అర్హత నిర్ణయించి ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాకు 4,586 ఇళ్లు మంజూరు కాగా, 797 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మరో 3,789 ఇళ్లు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని చెప్పారు. ఇప్పటివరకు రూ.87.04 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

# కాకతీయ ప్రెస్ క్లబ్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ



**భూపాలపల్లి ఆగస్టు 15 మనం న్యూస్:** జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ ఆవరణలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు శ్యాం, సతీష్, శ్రీనివాస్, కూర తోట తిరుపతి,డాక్ నాయక్, సంతోష్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో త్రివర్ణశోభితం



**ములుగు,ఆగస్టు15(మనంన్యూస్):** 80వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ములుగు మండలంలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. వంటిమామిడి మార్కెట్ కమిటీ కార్యాలయం చైర్మన్ విజయమోహన్,తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ రవీందర్ రెడ్డి,ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో మేరీ స్వర్ణకుమారి, పిఎసిఎస్ కార్యాలయం ముందు చైర్మన్ బట్టు అంజిరెడ్డి,పోలీస్ స్టేషన్ ముందు ఎస్సై రఘుపతి,శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ప్రొఫెసర్ డా,దండ రాజిరెడ్డి,ఆయా గ్రామ పంచాయతీలలో సర్పంచులు,ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో శాఖల అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు,కళాశాలలో ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్త మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ,నాయకులు పాల్గొన్నారు.

# పేదల ఇంట సన్న బియ్యం.. చేతిలో స్మార్ట్ రేషన్ కార్డు



- ఆహార భద్రతకు ప్రజా ప్రభుత్వ పెద్దపీట
- ఆకలి లేని తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ములుగు, ఆగస్టు 15, మనం ప్రతినిధి:** పేదల ఆకలి తీర్చుటకు, ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఆహార భద్రత కార్డులు మంజూరు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో నిర్వహించిన పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పేద కుటుంబాలు కూడా నాణ్యమైన సన్న బియ్యంతో రెండు పూటలా కడుపునిండా భోజనం చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ నాణ్యమైన బియ్యం తినాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. సన్న బియ్యం ప్రయోజనం ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి అందాలంటే రేషన్ కార్డు కీలకమని, అందుకే అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు.

గతంలో రేషన్ కార్డుల కోసం ఎంతోమంది పేదలు ఎదురుచూశారని, ప్రజా ప్రభుత్వం అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి రేషన్ కార్డులు అందించే ప్రక్రియను వేగవంతం చేసిందన్నారు. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా ఆరోగ్యశ్రీ తో పాటు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు.

అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డు లేని పేద కుటుంబాలను గుర్తించి వారికి ముందుగా కార్డులు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి ఆదేశించారు. ఆర్థికంగా స్థిరంగా ఉన్నవారి కంటే నిజమైన పేదలు, నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కొనుగోలు శక్తి లేని కుటుంబాలకు ప్రభుత్వ సహాయం ముందుగా అందాలన్నారు.

# పదవ తరగతి టాపర్స్‌కు నగదు పురస్కారాలు




**మహాదేవపూర్ ఆగస్టు 15 మనం న్యూస్: 80వ** స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా మహాదేవపూర్

బాలుర పాఠశాల పూర్వ విద్యార్థి గూడూరు రమేష్ వారి తల్లిదండ్రులు గూడూరు పుల్లయ్య, గూడూరు లక్ష్మిదేవి,సోదరుడు గూడూరు సారంగపాణి, మిత్రుడు చీకోటి రాజశేఖరం ల జ్ఞాపకార్థం పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలను అందించారు. మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్సెస్సీ 2025-26 లో ప్రథమస్థానం సాధించిన ఆరెందల రాజశేఖర్ కు 10116 రూపాయల నగదు, గోల్ మెడల్ ,ద్వితీయస్థానం సాధించిన ఆరెందల కౌశిక్ కు 5116 రూపాయల నగదు సిల్వర్ మెడల్, తృతీయస్థానం సాధించిన మద్దిరాల శివనవదీప్ కు 3116 రూపాయలనగదు బ్రాంజ్ మెడల్, పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని సల్పాల సంకీర్తనకు ఉత్తమ విద్యార్థినిగా గా 1116 నగదు,మెడల్, అందించారు.ఇదే విధంగా రాబోయే ముప్పై సంవత్సరాలపాటు పదవ తరగతిలో మొదటి మూడు స్థానాలు సాధించే విద్యార్థులకు పాఠశాలలో బెస్ట్ స్టూడెంట్ కు నగదు పురస్కారం అందిస్తామని రమేష్ తెలిపారు.స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్ కుమార్ అధ్యక్షత వహించగా, గ్రామ సర్పంచ్ శ హసీనాబాను,ఉప సర్పంచ్ శ్రీజ, వార్డు సభ్యులు,ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజయ్య, దేవేందర్ రెడ్డి, రమేష్,లచ్చయ్య, అనిల్,సమ్మయ్య,షాజహా,అనిత, కవిత, కిరణ్ కుమార్, కోటేశ్వర్, శ్రీనివాస్ మరియు వెంకటేశ్వర్లు విద్యార్థులు,పూర్వ విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ములుగులో మిన్నంటిన దేశభక్తి
- అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు
- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క



**ములుగు, ఆగస్టు 15, మనం ప్రతినిధి:** సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానం లో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తి వెల్లివిరిసేలా అట్టహాసంగా జరిగాయి. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దనసరి అనసూయ సీతక్క త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని వివరించారు.

అనంతరం స్వాతంత్ర సమరయోధులను ఘనంగా సత్కరించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి మంత్రి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు.

# విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

**కాటారం, ఆగష్టు15(మనం న్యూస్):** కాటారం మండలం ధన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేశారు.
స్వాతంత్ర దినోత్సవ వేడుకల అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ్, పలువురు దాతల సహకారంతో విద్యార్థులకు నగదుతో పాటు బహుమతులు పంపిణీ చేశారు.
కోరుకొప్పుల మనస్విని పదవ తరగతిలో 535 మార్కులు సాధించగా రూ.5 వేలు, బూతుకూరి రక్షిత 519 మార్కులు పొందగ రూ.3 వేలు నగదును గ్రామ సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ అందజేశారు. స్థానిక ప్రధానోపాధ్యాయులు సునిల్ కుమార్ ఒక్కక్కరికి రూ.2000 చొప్పున ప్రోత్సాహక బహమతిగా ఇచ్చారు. గ్రామస్థులు వీరగోని పెంటయ్య రిటైర్డ్ ఎంఈఓ ఆయన తండ్రి నర్సయ్య జ్ఞాపకార్థం 6వ తరగతి నుంచి 10వ తరగతి చదువుచున్న విద్యార్థులకు ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.1000, ద్వితీయ స్థానంలో ఉన్నవారికి రూ.700 చొప్పున నగదు ప్రోత్సాహం అందజేశారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఒక్కక్కరికి రూ. 300 నగదు ప్రోత్సాహకాలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో పాటు పాఠశాల కమిటీ చేర్మెన్లు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజబాబు, వెంకటేశ్వర్లు, శరత్ బాబు, లక్ష్మయ్య, సంధ్య, సీఆర్పీ శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాములు గణపతి నాయక్ గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# 22ఏ పేరుతో భారీ భూ మాఫియా

## నిషేధిత భూముల ముసుగులో భారీ దోపిడీ జరుగుతోంది

## 95 లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తరు?

## ఇదే జాబితాలో ప్రభుత్వం వేలం భూములు చేరుస్తున్నారని విమర్శలు

## మీ వెన్నంటి నడిచిన జెన్-జీ యువతకు మంత్రి పదవులు, ఎమ్మెల్సీలు ఇవ్వాలి?: బండి సంజయ్



హైదరాబాద్, మనం ప్రతినిధి : 22ఏ (నిషేధిత భూముల జాబితా) పేరుతో ఈ ముసుగులో తెలంగాణలో భారీ భూ దోపిడీ సాగుతోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఈ మేరకు నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనల మధ్య ఎలాంటి తేడా లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న 2.77 కోట్ల ఎకరాల్లో ఏకంగా 95 లక్షల ఎకరాలను 22ఏ నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారని బండి సంజయ్ నిలదీశారు.

ప్రజలు కష్టపడి కొనుక్కున్న స్థలాలు, పరిశ్రమలకు కేటాయించిన భూములు, ప్రభుత్వమే వేలం వేసిన భూములను కూడా ఈ జాబితాలో చేర్చి వేధిస్తున్నారని విమర్శించారు. విద్యాసంస్థల ఫీజు రీయింబర్స్ మెంట్ పాత బకాయిలను ఇంకా చెల్లించకుండా, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అడ్వాన్స్ ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. జెన్-జీ యువతకు స్థానం కల్పిస్తామనే కాంగ్రెస్ మాటలు నిజమైతే... వెంటనే యువకులకు మంత్రి పదవులు, ఎమ్మెల్సీ సీట్లు కేటాయించాలని సవాల్ విసిరారు.

# కేసుల పరిష్కారంలో తెలంగాణ టాప్

- రాజ్యాంగంపై విశ్వాసం ఉండాలి
- న్యాయవ్యవస్థ నిబద్ధతగా పనిచేయాలి
- 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ పిలుపు



హైదరాబాద్, మనం ప్రతినిధి: రాష్ట్రంలో గడచిన ఏడాది కాలంలో 88.56 శాతం కేసులను పరిష్కరించినట్లు తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ వెల్లడించారు. అయితే, న్యాయ వ్యవస్థలో రాజ్యాంగ విలువలు, ప్రజాసేవ, న్యాయాన్ని వేగంగా అందించాల్సిన బాధ్యతపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్త హైకోర్టు భవన సముదాయం జోన్-2 నిర్మాణ పురోగతితో పాటు పాఠశాల ఉపాధ్యాయులకు బాలల చట్టాలపై శిక్షణ, బాలికల హక్కులపై అవగాహన కార్యక్రమాలను ఆయన వివరించారు. టెక్నాలజీ అనుసంధానంతో న్యాయ సేవలు మరింత డిజిటల్‌గా మారుతున్నాయని వెల్లడించారు.

తెలంగాణ రాష్ట్రంలో నమోదైన కేసులు, వాటి పరిష్కారం విషయంలో తెలంగాణ హైకోర్టు దూకుడు కొనసాగిస్తోంది. గత ఏడాది కాలంలో నమోదైన కేసుల్లో మునుపెన్నడు లేనివిదంగా అత్యధిక శాతం కేసులను పరిష్కరించినట్లు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హైకోర్టు ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రసంగించారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రజలకు న్యాయం అందించడంలో న్యాయవ్యవస్థ మరింత నిబద్ధతతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన ఆదర్శాలను మరోసారి గుర్తుచేసుకున్న సీజే అపరేశ్ కుమార్ సింగ్.. రాజ్యాంగంపై విశ్వాసాన్ని ఉంచుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే సంస్థలను మరింత బలోపేతం చేయడంతో పాటు ఐక్యత, కరుణ, సమష్టి బాధ్యతతో ప్రజలకు సేవ చేయాలని పేర్కొన్నారు. కేసులను వేగంగా పరిష్కరించడానికి బెంచ్‌తో పాటు బార్ సహకారం కూడా ఎంతో కీలకమని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ న్యాయవ్యవస్థ మౌలిక వసతులు, మానవ వనరులు, సాంకేతికత పరంగా ఈ ఏడాది చేపట్టిన పలు కార్యక్రమాలను ఈ సందర్భంగా సీజే అపరేశ్ కుమార్ సింగ్ వివరించారు. రాజేంద్రనగర్లో నిర్మిస్తున్న కొత్త హైకోర్టు భవన సముదాయంలోని జోన్-2కు శంకుస్థాపన జరిగిందని.. నిర్మాణ పనులు సుమారు 20.25 శాతం పూర్తి అయినట్లు తెలిపారు.

విద్యార్థుల్లో న్యాయ అవగాహన పెంచేందుకు పాఠశాల విద్యాశాఖతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ద్వారా 1,753 మంది ఉపాధ్యాయులకు బాలల హక్కులు, చట్టాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ చెప్పారు. బాలికల హక్కులు, గౌరవం, రక్షణపై అవగాహన కోసం 500 మందికి పైగా విద్యార్థినులతో 2కే రన్ నిర్వహించినట్లు వెల్లడించారు. మరోవైపు.. న్యాయవ్యవస్థలో టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ-ఫైలింగ్‌తో పాటు డిజిటల్ కోర్టు సేవలను హైకోర్టు, జిల్లా న్యాయస్థానాల్లో విస్తరించినట్లు సీజే తెలిపారు. ఈ-సమ్మన్స్, ఐసీజేఎస్, సీసీటీఎన్ఎస్, ఈ-ప్రిజన్స్ వంటి వ్యవస్థల అనుసంధానంతో క్రిమినల్ జస్టిస్ సమాచార మార్పిడి మరింత వేగవంతమైందని పేర్కొన్నారు. హైకోర్టు సిబ్బంది కోసం ఆటల పోటీలు నిర్వహించడం, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం వంటి కార్యక్రమాలను కూడా ప్రస్తావించారు.

# వచ్చే ఎన్నికల్లో గెలుస్తం

- తెలంగాణలో అధికారంలోకి వస్తం
- నా ప్రాణంపోయిన బీఆర్ఎస్‌తో కలవను
- కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాదు?.. కవిత జోస్యం

హైదరాబాద్, మనం ప్రతినిధిః తెలంగాణ రక్షణ సేన అధినేత్రి. కవిత, బీఆర్ఎస్ పార్టీతో భవిష్యత్తులో కలిసి పనిచేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నా 'ప్రాణం ఉన్నంత వరకు బీఆర్ఎస్‌తో కలిసి ఎట్టి పరిస్థితుల్లో పనిచేయను' అని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. కుటుంబ సభ్యులతో వ్యక్తిగత సంబంధాలు వేరని, రాజకీయాలు వేరని ఆమె తేల్చి చెప్పారు. అయితే, బీఆర్ఎస్‌ను అధికారంలోకి రాకుండా చేయడం తమ సిద్ధాంతం కాదని కూడా అన్నారు. పార్టీ నుంచి తనను బహిష్కరించిన తీరుపై ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి షోకాజు నోటీసు ఇవ్వకుండానే తనను పార్టీ నుంచి పంపించేశారని, సస్పెన్షన్కు ఏడాది ముందు నుంచే తనను పక్కన పెట్టారని ఆరోపించారు. అయినప్పటికీ, నైతిక విలువలకు కట్టుబడి తానే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని గుర్తుచేశారు. తన తండ్రి కేసీఆర్ను తాను ఎన్నడూ ఎదిరించలేదని ఆమె పేర్కొన్నారు. తన నూతన పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వస్తామని కవిత ధీమా వ్యక్తం చేశారు. 'మాది ఆర్ట్ మూవీ కాదు, కమర్షియల్ మూవీ. నేను గెలవకపోతే ఇంకెవరు గెలుస్తారో తెలియదు' అని వ్యాఖ్యానించారు. తన తండ్రి కేసీఆర్ తరహాలోనే తాను కూడా సరికొత్త చరిత్ర సృష్టిస్తానని ధీమాగా చెప్పారు. సామాజిక న్యాయం, లౌకికవాదమే తమ పార్టీ ప్రధాన ఎజెండా అని ఆమె వెల్లడించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని విమర్శించారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు ఢిల్లీ వేదికగా పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు. ఇప్పటికే 100 రోజుల్లోనే 42 నియోజకవర్గాల్లో పార్టీ కమిటీల నిర్మాణాన్ని పూర్తి చేశామని ఆమె వివరించారు.

# బ్రిటీష్ కుట్రలు నేటి తరానికి తెలియాలి

## బ్రిటీష్ విధానాలతో దేశంలో కుల వ్యవస్థ మరింత తీవ్రం

## ఆదివాసీలకు తీరని అన్యాయం చేసిండ్రని కవిత ధ్వజం

హైదరాబాద్, మనం ప్రతినిధి : ఆంగ్లేయుల పాలనలో జరిగిన దారుణాలు, సమాజాన్ని ముక్కలు చేయడానికి వారు అవలంబించిన 'విభజించి పాలించే' కుట్రల గురించి నేటి తరానికి పూర్తి స్థాయిలో తెలియాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు. మన చరిత్రను సరిగ్గా అర్థం చేసుకున్న వారు మాత్రమే దేశ భవిష్యత్తును అద్భుతంగా నిర్మించగలరని ఆమె అన్నారు.

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం వెళా, తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రెండు ప్రపంచ యుద్ధాల్లో భారతీయ సైనికులను బలవంతంగా వాడుకుని వేలాదిమంది ప్రాణాలను బ్రిటీషర్లు బలితీసుకున్నారని మండిపడ్డారు. వారు తెచ్చిన విధానాల వల్లే దేశంలో కుల వ్యవస్థ మరింత తీవ్రతరమైందని, అడవుల్లో ప్రశాంతంగా జీవించే ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. బ్రిటీష్ పాలకులు దేశం విడిచి వెళ్లినా, వారి ఆలోచనా వైఖరి మాత్రం ఇంకా ఇక్కడే ఉండిపోవడం విచారకరమని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇంగ్లీష్ మాట్లాడేవారే గొప్ప అన్నట్లుగా చూస్తూ, మాతృభాష అయిన తెలుగు మాట్లాడేవారిని తక్కువ చేసి చూడడం ఆనాటి గులాంగిరీకి నిదర్శనమన్నారు. చర్మం రంగును బట్టి మన మధ్య వైషమ్యాలు సృష్టించిన ఆనాటి మైండ్సెట్ను వీడి, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు.

# ఐటీడీఏ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఎగురవేసిన పిఓ బి.రాహుల్



**భద్రాచలం, ఆగస్టు 15(మనం న్యూస్):** భారత స్వంతంత్ర పోరాటంలో దేశ సమగ్రతకు సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి, ఆసువులు బాసిన మన జాతి పిత మహాత్మాగాంధీ, పండిత్ జవహర్ లాల్ నెహ్రూల లాంటి మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నా మని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శనివారం నాడు 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో యూనిట్ అధికారుల సమక్షంలో పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, దేశ భక్తులందరికీ అలాగే స్వేచ్ఛకై తిరుగుబాటు చేసిన త్యాగ ధనులు అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ వంటివారు మనకు ఆదర్శ ప్రాయంగా ఉండాలని, మహనీయుల ఆశయాలు త్యాగల స్ఫూర్తి తో ప్రపంచ దేశాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని, వేల సంవంత్సరాల చారిత్రిక సాంస్కృతిక వైభవంతో భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచి సామరస్య సహనమే మౌలిక లక్షణాలతో పయనిస్తున్న మనదేశ చరిత్రలో ఇది ఒక మైలు రాయని అన్నారు.

## వామ్మో.. ఇదేం మార్ఫింగ్ రా సామి..

# తెలంగాణలో 'ఫోటో వార్'..

## తారాస్థాయికి చేరిన కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫైటింగ్

## సోషల్ మీడియాలో ఇరు పార్టీల నడుమ యుద్ధం

## ఒకరిపై ఒకరు మార్ఫింగ్ ఫొటోలతో 'ఎక్స్' వేదికగా దాడి

## బీజేపీ పెట్టిన పోస్టుకు బీఆర్ఎస్ కౌంటర్.. దానికి కాంగ్రెస్ ఘాటు రిప్లై

## అధికారిక ఖాతాల నుంచే పోస్టులు రావడంతో వేడెక్కిన రాజకీయాలు




హైదరాబాద్, మనం ప్రతినిధి : తెలంగాణలో రాజకీయాలు మరింత వేడెక్కాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య విమర్శల పర్వం ఇప్పుడు సోషల్ మీడియాలో 'ఫోటో వార్' రూపం తీసుకుంది. 'ఎక్స్' వేదికగా ఇరు పార్టీల అధికారిక ఖాతాల నుంచే ఎడిట్ చేసిన ఫోటోలతో ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో దాడి చేసుకుంటుండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ఈ ఫోటోల యుద్ధానికి తెలంగాణ బీజేపీ పెట్టిన ఓ సోషల్ మీడియా పోస్ట్ కారణమైంది. 'వన్ టీమ్, వన్ మిషన్ - వికసిత్ తెలంగాణ' అనే క్యాప్షన్‌తో బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ వంటి నేతల గ్రూప్ ఫోటోను బీజేపీ పోస్ట్ చేసింది. దీనిపై వెంటనే స్పందించిన బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం.. ఆ ఫోటోలో సీఎం రేవంత్ రెడ్డిని చేర్చి 'అసలు వ్యక్తిని మర్చిపోయారేంటి?' అంటూ వ్యంగ్యంగా పోస్ట్ చేసింది. రేవంత్ రెడ్డి, బీజేపీ ఒక్కటేనని చెప్పే ప్రయత్నం చేసింది. ఇక, బీఆర్ఎస్ పోస్ట్‌పై తీవ్రంగా స్పందించిన కాంగ్రెస్ పార్టీ, అంతకుమించిన దూకుడుతో బదులిచ్చింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీజేపీ నేత బండి సంజయ్ కాళ్లపై పడినట్లుగా మార్ఫింగ్ చేసిన ఫోటోను తమ అధికారిక ఖాతాలలో పోస్ట్ చేసి ఎదురుదాడికి దిగింది.

అయితే, ఈ మార్ఫింగ్ ఫొటోల వివాదం ఇక్కడితో ఆగలేదు. మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు వంటి అంశాలపై కేటీఆర్, హరీశ్రావు వ్యంగ్య పోస్టులు పెడుతుండగా, కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ ఫాం హౌస్ పాలన, కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలను ఎత్తిచూపుతూ కౌంటర్లు ఇస్తోంది. గతంలో కాంగ్రెస్ నిర్వహించిన ఆన్‌లైన్ పోల్‌ను బీఆర్ఎస్ నకిలీ ఖాతాలతో హైజాక్ చేసిందని కాంగ్రెస్ ఆరోపిస్తుండగా, ఆ పోల్ ఫలితాలే ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని బీఆర్ఎస్ ట్రోల్ చేస్తోంది. ప్రభుత్వ హామీల అమలులో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికే డిజిటల్ మాధ్యమాలను వాడుకుంటున్నామని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు, బీఆర్ఎస్ మైండ్గేమ్ను తిప్పికొట్టడానికే తాము కూడా గట్టిగా బదులివ్వాల్సి వస్తోందని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. ప్రధాన పార్టీల అధికారిక సోషల్ మీడియా ఖాతాల నుంచే ఈ స్థాయిలో మార్ఫింగ్ దాడులు జరగడం చూసి నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే, రానున్న రోజుల్లో ఇరు పార్టీలు, నేతల నడుమ వివాదం ఇట్లాగే కొనసాగితే? ఈ సోషల్ మీడియా వార్ మరింత ముదిరే సూచనలు కనిపిస్తున్నాయని పొలిటికల్ విశ్లేశకులు చేప్తున్నారు.

# ఎగిరిన మువ్వన్నెల జెండా



**గణపురం ఆగస్టు 15మనం న్యూస్:** గణపురం మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ని పలు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలలు, పలు కుల, కార్మిక, యువజన సంఘాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎంపీడీవో ఆఫీస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్, గ్రామపంచాయతీ, ఎంఈఓ ఆఫీస్, జాతీయ జెండాను ఆవిష్కరించి చివరగా జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా నాయకులు కండె రవి మాట్లాడుతూ నిజమైన స్వతంత్రం అంటే 90 శాతం ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వాటాను పొందడమే అని తెలియపరచడం జరిగింది. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రిటైర్డ్ ఉద్యోగస్తులు, వివిద యువజన సంగాల నాయకులు, పురప్రముఖులు, ఉపద్యయ భృౌదం విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా దొంతుల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**టేకుమట్ల, ఆగస్టు 15(మనం న్యూస్):** జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ దొంతుల శ్రీనివాస్ జన్మదిన వేడుకలను టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద శ్రీ దొంతుల శ్రీనివాస్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్న శ్రీ దొంతుల శ్రీనివాస్ గారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాలు కలగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు దొంతుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు ఆడెపు సంపత్, మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, మోతె రాజమౌళి, బండి రవీందర్, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, బీసీ మండల అధ్యక్షులు తోడేటి కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు కుర్రే మల్లయ్య, అంబాల కిరణ్, కూర వెంకట రాజిరెడ్డి, నాంపల్లి వీరేశం, దిలీప్ రెడ్డి, తోట సునీత-సాగర్, నేరెళ్ల రామకృష్ణ, వంగ మమత-శ్రీధర్, మారం రచన-శ్రీకాంత్, గునిగంటి రజిని-మహేందర్ పాల్గొన్నారు.

అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట గట్టయ్య, కత్తి సంపత్, పోలు దాసరి రాజేశం, కొయ్యల చిరంజీవి, సంపత్ రావు, బండ రఘుత్వం రెడ్డి, వంగ నరేష్, కోరె చందు, స్వామిరావు, గునిగంటి మహేందర్, అంబేద్కర్ యువజన సంఘాల కన్వీనర్ అరుకొండ రాజయ్య, ఉపాధ్యక్షులు పరణంది రాములు, మండల యువజన అధ్యక్షులు అనిల్, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి యశ్వంత్ రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్న, గజ్జి రమేష్, ఓదెలు, ఎడ్ల రమేష్, పంజాల రవి, మల్లేష్, సంగి రవి, అంబాల రమేష్ తదితరులు పాల్గొని శ్రీ దొంతుల శ్రీనివాస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలు కాంగ్రెస్ శ్రేణుల ఉత్సాహభరిత పాల్గొనడం తో ఘనంగా జరిగాయి.

# 80 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా దుప్పట్ల పంపిణ

**టేకుమట్ల ఆగస్టు 15 (మనం న్యూస్):** మండలంలోని పెద్దంపల్లి గ్రామంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా సర్పంచ్ వ్యాసనవేణి శ్రీలేఖ సతీష్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం 6వార్డు సభ్యురాలు బొంగోని వైష్ణవి జన్మదిన సందర్భంగా వార్డులోని వృద్ధులకు వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేసి తన మానవత దృఢత్వాన్ని చాటుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని రాబోవు రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని బొంగోని వైష్ణవి నరేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వ్యాసనావేణి శ్రీలేఖ సతీష్ రావు , ఉపసర్పంచ్ శాస్త్రాల సమ్మయ్య, వార్డ్ మెంబర్లు బోల్లికొండ రాజన్న , అంబుల కుమారస్వామి, కన్నూరి సదయ్య, కోడారి సుజాత రాజు,వాసాల నీల రవి, చిట్యాల ప్రమీల పెద్ద పోశాలుగ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అన్ని రకాలుగా కృషి

## నల్గొండ రీజియన్ మేనేజర్ టీ జ్యోత్స్న



**నల్లగొండ, ఆగస్టు 15 (మనం ప్రతినిధి):** ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అన్ని రకాలుగా కృషి చేస్తానని నల్గొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ టి జ్యోత్స్న అన్నారు. శనివారం 80వ స్వాతంత్ర వేడుకలను నల్గొండ బస్టాండ్ ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ రిటైర్డ్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఆరోగ్యపరంగా సమస్యలు వచ్చినప్పుడు సకాలంలో మందులు ఇప్పించడానికి ప్రయత్నం చేస్తామన్నారు . చనిపోయిన ఆర్టీసీ కార్మికుల కుటుంబానికి 30000/ రూపాయలు అందేటట్లు చూస్తామన్నారు. 15 రోజుల్లో బస్సు పాసులు ఇప్పిస్తామన్నారు.అనంతరం ఆర్టీసీ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రీజినల్ అధ్యక్షుడు కత్తుల

**యాదయ్య, కార్యదర్శి పల్ రెడ్డి**

యాదగిరి రెడ్డి , బోనగిరి శంకరయ్య, కోశాధికారి బోయపల్లి ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు వద్దిరెడ్డి అంతిరెడ్డి ,సహాయ కార్యదర్శి వంగాల వెంకటరెడ్డి , దేవేందర్, లక్ష్మయ్య ,రాంశెట్టి ,డీఏ రెడ్డి ,రవీందర్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో అంబరాన్నంటిన సంబురాలు

- ముఖ్య అతిథులుగా హాజరైన పోలీసు ఉన్నాతాధికారులు

హైదరాబాద్, మనం ప్రతినిధి : దేశ వ్యాప్తంగా సాగుతున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందడి, హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో సంబురాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మహనీయులు చేసిన త్యాగాలను హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు, క్లబ్ సభ్యులు స్మరించుకున్నారు. దేశ, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. అయితే, భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జర్నలిస్టులు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకల్లో జాతీయ పతాకం రెపరెపలాడింది. జెండా ఆవిష్కరణ అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల నిస్వార్థ త్యాగాలను స్మరించుకుంటూ జర్నలిస్టులు, అధికారులు వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏసీపీలు వెంకట్ రెడ్డి, సంపత్ కుమార్‌లు మాట్లాడుతూ... 'దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛాయుత జీవనం వెనుక ఎందరో మహనీయుల పోరాటం, త్యాగాలు ఉన్నాయి. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది' అని పేర్కొన్నారు. సమాజంలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తూ, పాలక-ప్రజా విభాగానికి వారధిగా నిలుస్తున్న పాత్రికేయుల సేవలను అధికారులు ప్రత్యేకంగా కొనియాడారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ అభివృద్ధికీ, జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ వేడుకలకు ఇన్‌స్పెక్టర్ రామలింగారెడ్డి, డీఐ రవికుమార్, ట్రాఫిక్ సీఐ నాగరాజు, ఎస్ఐ చిరంజీవిలతో పాటు ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గ్యారంపల్లి శివాజీ, కోశాధికారి గుత్తి శేఖర్, పలువురు సీనియర్ జర్నలిస్టులు, ముఖ్య సలహాదారులు కోడికంటి శ్రీనివాస్, మండవ శ్రీశైలం, కొలనుపాక చంద్రమౌళి, దొంతుల వెంకటరామిరెడ్డి, పల్లా మహేందర్ రెడ్డిలతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ పారేల్లి సాగర్, ఉపాధ్యక్షులు ఏవి శ్రీధర్ రావు, కూకుట్ల నరోత్తం రెడ్డి, జాయింట్ సెక్రటరీ దాస రాజుతో పాటు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండా




**రాజకీయాలకు అతీతంగా జిల్లా అభివృద్ధికి నిధులు**

**వ్యవసాయ రంగాన్ని మరింత మెరుగుపరిచే విధంగా ముందుకు**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు**

**మహనీయుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి**

**80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**సూర్యాపేట, ఆగస్టు 15 (మనం ప్రతినిధి):** సూర్యాపేట జిల్లాను రాజకీయాలకి అతీతంగా సర్వతో ముఖాభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తునని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు శనివారం నిర్వహించిన 80 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పి కే నరసింహ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పోలీసులచే గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతకాన్ని ఎగురవేసి, జాతీయ గీతాలాపన, తెలంగాణ రాష్ట్రీయ గీతాలాపన ఆలపించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ ప్రజలని ఉద్దేశించి ప్రసంగిస్తు....ప్రియమైన జిల్లా ప్రజలకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ఉద్యమకారులకు, జిల్లాన్యాయమూర్తులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, పాత్రికేయులకు, కార్మిక, కర్షక, విద్యార్థిని విద్యార్థులు, ఉద్యమంలో అసువులు బాసిన తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిందని మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచిన మనం.. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో దేశ అంతర్గత శత్రువులైన పేదరికం, అసమానతలు, అస్పృశ్యత, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికామని,మనం సాధించుకున్న స్వాతంత్ర్యానికి అర్థం, పరమార్థం చేకూర్చే ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నమని ఈ పవిత్రమైన రోజున ఆ త్యాగధనులకు మనస్ఫూర్తిగా జోహార్లు అర్పిస్తూ, అట్టి మహనీయుల స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుస్తూ, పూజ్య బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేయడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం మన జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు మరియు పథకాల ప్రగతిని మీకు తెలియజేయడానికి నేనెంతో సంతోషిస్తున్నాను...

**ప్రజా సంక్షేమ కార్యక్రమాలు:**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన సంక్షేమ కార్యక్రమాలు సూర్యాపేట జిల్లాలో పెద్ద సంఖ్యలో కుటుంబాలకు చేరుతున్నాయి.మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు సుమారు 5 కోట్ల 68 లక్షల మహిళా ప్రయాణాలు జరిగాయి. దీని ద్వారా మహిళలకు సుమారు రూ.343 కోట్ల 87 లక్షల మేర ఆర్థిక ప్రయోజనం కలిగింది. ఈ కార్యక్రమం మహిళలకు ప్రయాణ ఖర్చు తగ్గడం తో పాటు విద్య, ఉద్యోగం, వైద్యం, ఉపాధి మరియు కుటుంబ అవసరాల కోసం వారి ప్రయాణ సౌలభ్యాన్ని పెంచింది.

# మహేందర్ నిబద్ధతకు దక్కిన సేవా పథకం పురస్కారం

- **స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఐజీపీ, ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న మహేందర్**




**తుంగతుర్తి, ఆగస్టు 15 ( మనం న్యూస్ ):** 80 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ పథకాలలో భాగంగా పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించినందుకు సేవా పథకం అవార్డుకు మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన గుండగాని మహేందర్(ఏఇ 953) ఎంపికయ్యారు. మహేందర్ ఇంటెలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహించి బదిలీపై వచ్చి ముఖ్యమంత్రి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. మహేందర్ నిబద్ధతను గుర్తించిన ఉన్నత అధికారులు సేవా పథకానికి ఎంపిక చేశారు. శనివారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గజరావు భూపాల్, ఐపీఎస్, ఐజీపి మరియు ఏ. రాజేష్, ఎస్పీ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన సేవా పథకం అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ... అవార్డు అందుకోవడం తనకు ఎంతో గర్వంగా, ఆనందంగా ఉందని తెలిపారు. తన సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందించిన ఐజీపీ కి, ఎస్పీ కి కృతజ్ఞతలు, తెలిపారు.

## కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**యాదాద్రి భువనగిరి,ఆగస్టు 15 (మనం ప్రతినిధి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం ఐడిఓసి ఆవరణ వద్ద జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ముందుగా కలెక్టర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు సాత్విక్ , కృతిక, జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి ,కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**యాదాద్రి భువనగిరి,ఆగస్టు 15 (మనం ప్రతినిధి):** 80వ, భారత స్వాతంత్ర్య దినోత్సవము సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని, తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ముఖ్య అతిథి హోదాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రియమైన స్వాతంత్ర్య సమరయోధులకు, అమరవీరుల కుటుంబ సభ్యులకు, జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, న్యాయమూర్తులకు, అధికారులు, ఉద్యోగులకు, కర్షకులు, కార్మికులు, పాత్రికేయులు, విద్యార్థినీ విద్యార్థులకు 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచ చరిత్రలో ఆగస్టు 15వ తేదీకి విశిష్ట స్థానం ఉంది. సుమారు రెండు శతాబ్దాల బ్రిటిష్ పాలన నుంచి మన దేశానికి స్వాతంత్ర్యం లభించిన పవిత్రమైన రోజు ఇది. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారు. వారి త్యాగాలకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని, దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం మనమందరం ఐక్యంగా పనిచేద్దాం. పూజ్య బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేయడానికి కృషి చేద్దాం. ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని మీకు వివరించడానికి సంతోషిస్తున్నాను అని అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక: తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా 2026 మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికను నిర్వహించింది అని తెలిపారు. పరిశుభ్రత, వ్యవసాయం, విద్య, వైద్యం, తాగునీరు, మౌలిక వసతులు, ఉపాధి, సంక్షేమ రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి సత్వర పరిష్కారాలు అందించటం జరిగింది అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని విస్తరించడంతో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమాన్ని చేపడుతోంది. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఎలిమెంటరీ స్కూళ్ల ఏర్పాటు ద్వారా నాణ్యమైన విద్యను మరింత చేరువ చేస్తోంది అని వివరించారు. ప్రజల ఆర్థిక భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు రూ.5 లక్షల వరకు బీమా రక్షణ కల్పించే పథకాన్ని కూడా ప్రవేశపెడుతోంది. ఈ కార్యక్రమాలు ప్రజల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తు, పేద కుటుంబాల ఆర్థిక భద్రతను బలోపేతం చేసే ముఖ్యమైన చర్యలుగా నిలుస్తాయి. మహాలక్ష్మి పథకం: మన జిల్లాలో ఇప్పటివరకు ఆర్టిసి బస్సులలో 2 కోట్ల 50 లక్షల మహిళా ప్రయాణికులకు 131 కోట్ల 78 లక్షల రూపాయలతో ఉచిత ప్రయాణం కల్పించనైనది. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళా సాధికారత మరియు వంట గ్యాస్ సిలిండర్లను తక్కువ ధరకు అందించాలని ఉద్దేశ్యంతో 500 రూపాయలకు ఎల్పిజి సబ్సిడీ సిలిండర్ ఇవ్వాలని సంకల్పించి, అందులో భాగంగా మన జిల్లాలో 1 లక్ష 28 వేల 282 మందిని మహాలక్ష్మి పథకం క్రింద అర్హులుగా గుర్తించి, 8 లక్షల 9 వేల 387 సిలిండర్ల ను అందచేసి 25 కోట్ల 91 లక్షల రూపాయల సబ్సిడీ మొత్తమును వారి ఖాతాలలో జమ చేయడం జరిగింది అని అన్నారు. గృహజ్యోతి పథకం: గృహజ్యోతి పథకంలో భాగంగా ఇప్పటివరకు 135 కోట్ల 52 లక్షల రూపాయల విలువ గల విద్యుత్ ను 1 లక్ష 52 వేల 733 మంది వినియోగదారులకు మార్చి 2024 నుండి జీరో బిల్ ఇవ్వడం జరుగుచున్నది. వ్యవసాయ శాఖ : రైతు భరోసా: రైతుభరోసా పథకం క్రింద ఎకరానికి 12,000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. వానాకాలం 2026-27 సంవత్సరాలో 2 లక్షల 40 వేల 147 మంది రైతులకు 314 కోట్ల 13 లక్షల రూపాయలు వారి ఖాతాలలో జమ చేయడము జరిగింది. రైతు బీమా పథకం: రైతు బీమా పథకం ద్వారా మన జిల్లాలో 2025-26 సంవత్సరములో ఇప్పటివరకు మరణించిన 547 మంది రైతుల కుటుంబాలకు 27 కోట్ల 35 లక్షల రూపాయలు వారి నామిని ఖాతాలలో జమ చేయడం జరిగింది. పంటల వైవిధ్యీకరణ: ఎల్నినో ప్రభావం కారణంగా ఏర్పడే ప్రతికూల వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, జిల్లాలో కందులు, ఆముదం, జొన్న తదితర ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించి, వాటి విస్తీర్ణాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రతిపాదించింది.

ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి మండలాల వారీగా నిర్దిష్ట సాగు లక్ష్యాలను నిర్దేశించడం జరిగింది. నిర్దేశిత లక్ష్యాలకు అను గుణంగా సంబంధిత వ్యవసాయ శాఖల అధికారుల సమన్వయంతో రైతులను ప్రోత్సహించ డంతో, జిల్లాలో ఆరుతడి పంటల సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతూ వస్తోంది అని తెలిపారు.

# మహానుభావుల త్యాగాల ఫలితమే దేశ స్వాతంత్రం



- **ప్రజాస్వామ్య పాలన శ్రీకారానికి నాంది**
- **అమరుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి**
- **పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తా**
- **పద్మశాలిల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పిసిక వీరయ్య**

**సూర్యాపేట ఆగస్టు 15 (మనం ప్రతినిధి):** ఎందరో మహనీయుల పోరాట త్యాగాల ఫలితమే భారతదేశ స్వాతంత్రం అని పద్మశాలి సంఘం సీనియర్ నాయకుడు జిల్లా ఉపాధ్యక్షుడు పిసిక వీరయ్య అన్నారు. శనివారం 90వ స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని పట్టణంలోని ఆ సంఘ భవనంలో మువ్వన్నెల జెండా ఎగరవేసి జాతీయగీతం ఆలపించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ... 200 సంవత్సరాల బ్రిటిష్ పాలన అంతమొందించి స్వయం పాలన ఏర్పడిన రోజు 1947 ఆగస్టు 15 తేదీ బానిస సంఖ్యలను విముక్తి చేసి ప్రజాస్వామిక పాలనకు శ్రీకారం చుట్టారని గుర్తు చేసుకున్నారు. ఇదే పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని ఎందరో చిరస్మరణీయుల త్యాగాలు స్మరించుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రాంతం కుల మతాలకు అతీతంగా యావత్ భారత జాతి మొత్తం సమైక్యంగా జరుపుకునే ఏకైక పండుగ స్వాతంత్ర దినోత్సవం ఒకటేనని పేర్కొన్నారు. ఆ మహనీయుల జీవిత చరిత్ర నేటి తరానికి స్ఫూర్తి నిస్తుందని కొని యాడారు. అదేవిధంగా చేనేత వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న పద్మశాలీలను ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. జిల్లాలో పద్మశాలిల అభివృద్ధి కోసం మరింతగా కృషి చేస్తానని చెప్పుకొచ్చారు. ఈ వేడుకల్లో మాజీ కౌన్సిలర్ చల్ల మల్ల నరసింహ. దూలం నగేష్ పెండెం కృష్ణ మిర్యాల గోపాలకృష్ణ మిట్ట కోల యుగంధర్ పున్న వెంకన్న ఎలా సత్యనారాయణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 9 భద్రతా ఫీచర్లతో స్మార్ట్ రేషన్ కార్డులు

- **సీఎం నుండి సాధారణ పౌరుడి వరకు సన్నబియ్యమే తింటున్నారు**
- **రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ**
- **రాబోయే రోజుల్లో పేద వారికి మరిన్ని సంక్షేమ పథకాలు**
- **రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**




**నలగొండ-- ఆగస్టు 15 (మనం ప్రతినిధి):** రాబోయే కాలంలో పేదవారికి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ కలెక్టరేట్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నీలగిరి మహిళా సమాఖ్య పెట్రోల్ బంకు ను ప్రారంభించడం జరిగిందని,సూపర్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, అలాగే గొల్లగూడలో 552 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేసి పేదవారిచే గృహప్రవేశం చేపయించి సొంత ఇంటి కల నెరవేర్చడం జరిగిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదవారికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వడంతోపాటు,కొత్త సభ్యులను రేషన్ కార్డులలో చేర్చామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సంగారెడ్డిలో ప్రారంభమైన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 3.40 కోట్లమందికి ప్రతి ఒక్కరికి కేజీ 50 రూపాయలు పైగా విలువ చేసే నాణ్యమైన 6 కేజీల సన్న బియ్యం ఉచితంగా ఇవ్వడం జరుగుతున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి సాధారణ పౌరుడి వరకు సన్న బియ్యం తింటున్నారని, రేషన్ కార్డు జారీ ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని, రేషన్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకున్న రెండు రోజుల్లోనే విచారణ చేసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు. నల్గొండ జిల్లాలో నూతనంగా 81279 రేషన్ కార్డులు ఇవ్వడం ద్వారా 2,38,171 మందికి లబ్ది చేకూరిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదవారికి అవసరమైన రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత బస్సు ప్రయాణం ఉచిత విద్యుత్ రైతు భరోసా లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు 12 వేల కోట్ల రూపాయలను ఆదా చేసుకోవడం జరిగిందని,నల్లగొండ జిల్లాలో మొదటి సంవత్సరం నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, రెండవ విడత 2500 చొప్పున ఇండ్లు మంజూరు అయ్యాయని, ఇంకా కావాలంటే ఎన్నైనా మంజూరు చేయించి నల్గొండ జిల్లాను గుడిసెలు లేని జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తానని ,అలాగే జిల్లాలో ప్రతి ఎకరానికి సాగు నీరు అందించేలా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.

## కన్నాయిగూడెంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కన్నాయిగూడెం, ఆగస్టు 15, మనం ప్రతినిధి:** కన్నాయిగూడెం మండల తహసీల్దార్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేశారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యత, ప్రజాసేవకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రాంగణం జాతీయ జెండాలు, త్రివర్ణ పతాకాలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**కోదాడ, ఆగష్టు 15(మనం న్యూస్):**80 వ స్వతంత్ర దినోత్సవంసందర్భంగా సంత అడ్డా యూనియన్ సభ్యులు జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ కమిటీ ముందర ఇట్టి జెండా పండుగకు యూనియన్ సర్పంచి చింతా నాగేశ్వరావు జెండా ఎగరవేసి స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచి వీరస్వామి, కోశాధికారి గోపి, మాజీ సర్పంచి పర్వతం శ్రీను, టీ సుబ్బారావు, సైదులు, టి పుల్లారావు, వి రాము, ఆర్ నరేందర్, బత్తుల రామకృష్ణ, లింగ బాబు, సతీష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### దేశభక్తిని చాటిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు




**రంగారెడ్డి జిల్లా, 15 (మనం న్యూస్):** కొంగరకలాన్లోని రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా,పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్ల మధ్య జరిగిన ఈ వేడుకలకు రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.జాతీయ పతాకావిష్కరణ అనంతరం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది, ప్రజలను కలుసుకుని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరిస్తూ ప్రజల నుద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రదర్శన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ, హౌసింగ్, సంక్షేమ శాఖలు, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, అగ్నిమాపక, ఐసీడీఎస్ తదితర శాఖలకు సంబంధించిన శకటాలను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు తిలకించారు. అనంతరం పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవన, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలను అధికారులు మంత్రికి వివరించారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- **సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రభుత్వ పాలన లక్ష్యం**
- **మంత్రి దామోదర రాజనర్సింహ**

**సంగారెడ్డి, ఆగస్టు 15 మనం న్యూస్ ప్రతినిధి:** నెహ్రూ, ఇందిరమ్మ అందించిన సంక్షేమ స్ఫూర్తితో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మంత్రి ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయానికి ప్రాధాన్యతనిస్తూ వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. పేదలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు తదితర వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. మహిళా సాధికారతలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.225 కోట్ల విలువైన రుణాల చెక్కును మంత్రి పంపిణీ చేశారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవడంతో పాటు, చిన్నతరహా వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాలను చేపట్టి అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు.




స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అద్భుతంగా ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులను మంత్రి దామోదర రాజనర్సింహ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జేఆర్ హైస్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**ఏటూరునాగారం, ఆగస్టు 15, మనం ప్రతినిధి:** ఏటూరునాగారం జేఆర్ హైస్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ దేశభక్తి, సాంస్కృతిక వేషధారణలతో ఆకట్టుకున్నారు. భారత స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పలువురు విద్యార్థులు జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలతో సందడి చేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు క్రమశిక్షణతో నిర్వహించిన కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు.వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పరకాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

- **పరకాలలో రూ.400 కోట్లకు పైగా అభివృద్ధి పనులను ప్రారంభించనున్న సీఎం**
- **సీఎం పర్యటనతో పరకాల అభివృద్ధికి కొత్త దిశ**
- **మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**హనుమకొండ , ఆగస్టు 15 (మనం ప్రతినిధి):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేడు మధ్యాహ్నం పరకాలలో పర్యటించనున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పరకాల లో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, పరకాల, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత తో కలిసి పరకాల లోని స్థానిక అంగడి స్థలం వద్ద భారీ బహిరంగ సభ ప్రాంగణం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో హెలిపాడ్ వద్ద ఏర్పాట్లను ప్రత్యక్షంగా మంత్రి శనివారం పరిశీలించారు. పరకాలలోని అంగడి స్థలం వద్ద సభా ప్రాంగణం, వేదిక, పార్కింగ్, ట్రాఫిక్, భద్రత, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయి, జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నియోజకవర్గంలో రూ.400 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజల చిరకాల అవసరాలను తీర్చే ఈ కార్యక్రమాలు పరకాల అభివృద్ధికి కొత్త ఊపునిస్తాయన్నారు.



### వంద పడకల ఆసుపత్రి పూర్తి

గతంలో శంకుస్థాపన చేసిన పరకాల వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రస్తుత ప్రభుత్వం అవసరమైన నిధులు సమకూర్చి పూర్తి చేసిందన్నారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కృషి, ముఖ్యమంత్రి సహకారంతో ఆసుపత్రి అందుబాటులోకి వస్తుండటంతో పరకాల, పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం స్థానికంగానే లభించనుందని పేర్కొన్నారు.

# ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం



- **మంత్రి కొండా సురేఖ**

**వరంగల్ ఆగస్టు 16(మనం ప్రతినిధి ):** దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుకు 24 గంటలు పనిచేస్తున్నారని దేశంలోనే ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని మంత్రి కొండ సురేఖ సందర్భంగా కిలా వరంగల్ కోటపై ఏర్పాటుచేసిన జెండాను ఎగురవేశారు అనంతరం ప్రసంగిస్తూ తెలిపారు భారత స్వాతంత్ర్య ఇక్కడికి విచ్చేసిన నగర ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, అధికారులకు, పాత్రికేయ మిత్రులకు, ఉద్యోగులకు మరియు విద్యార్థులకు నా హృదయపూర్వక 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రిగా నేడు ఈ పవిత్ర వేడుకల్లో పాల్గొనడం నాకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో కష్టనష్టాలను ఓర్చి, తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి దేశభక్తికి ప్రతీకగా నిలిచిన మహనీయులందరికీ ఈ సందర్భంగా శిరస్సు వంచి ఘన నివాళులు అర్పిస్తున్నానని అన్నారు.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, యువత బలిదానాలు, విద్యార్థుల అలుపెరగని పోరాటాల ఫలితంగా మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని . రాష్ట్ర ప్రజల ఆశయాలు, ఆత్మగౌరవం, అమరుల త్యాగాల స్ఫూర్తితో తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక' ను రూపొందించి కార్యాచరణ ద్వారా సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనకు కొత్త ఊపునిస్తూ తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగుతున్నామని . ముఖ్యమంత్రి దూరదృష్టి నాయకత్వ పటిమతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో దూసుకు పోతుందని అన్నారు

# మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

**వరంగల్, ఆగస్టు 15: (మనం ప్రతినిధి ):** వరంగల్ జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు మంత్రి స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. గతంలో రేషన్ కార్డుల నిర్వహణలో ఉన్న లోపాలను అధిగమించేందుకు ప్రభుత్వం ఆహార భద్రత వ్యవస్థను ఆధునీకరించి స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోందన్నారు. పేదలు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి చర్యలు చేపట్టిందన్నారు. గతంలో రేషన్ కార్డుల ద్వారా వేలు ముద్రలు పడకుండా లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొనేవారని, అలాంటి సమస్యను అధిగమించుటకు స్మార్ట్ రేషన్ కార్డును రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రాష్ట్ర వ్యాప్తం పంపిణీ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్మెంట్, ఇందిరమ్మ ఇళ్ల తదితర సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. 'రేషన్ మొబైల్' అప్లికేషన్ ద్వారా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో పూర్తి పారదర్శకత ఉంటుందని తెలిపారు. లబ్ధిదారుల కుటుంబం మాత్రమే కార్డును స్వైప్ చేసే విధంగా వ్యవస్థను ప్రభుత్వం రూపొందించింది అని, ఆన్లైన్ ద్వారా రేషన్ అందుతున్న తీరును ట్రాక్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.
జిల్లాలో ఇప్పటికే 29,772 కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశామని తెలిపారు అందులో లబ్దిదారులు 93825 ఉన్నారన్నారు. జిల్లాలో మొత్తం 296929 రేషన్ కార్డులు ఉండగా, సుమారు 9 లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం అందిస్తున్నట్లు చెప్పారు.

# కోతుల దాడిలో రైతు మృతి



**నల్లబెల్లి, ఆగస్టు 15, మనం న్యూస్:** కోతుల దాడిలో తీవ్రంగా గాయపడిన ఓ రైతు చికిత్స పొందుతూ మృతి చెందిన విషాద ఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నందిగామ గ్రామంలో శనివారం వెలుగుచూసింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నందిగామ గ్రామానికి చెందిన వర్ని యాదగిరి (45) రెండు రోజుల క్రితం వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా గ్రామ సమీపంలో కోతుల గుంపు ఒక్కసారిగా దాడి చేసింది. ఈ ఘటనలో యాదగిరికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను ములుగు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. రెండు రోజులపాటు చికిత్స పొందినప్పటికీ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం యాదగిరి మృతి చెందాడు. కోతుల దాడిలో యాదగిరి మృతి చెందడంతో నందిగామలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

# ఐడీఓసీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



- **జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పేయి**

**హన్మకొండ, ఆగస్టు 15 (మనం ప్రతినిధి ):** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హన్మకొండ జిల్లా కలెక్టరేట్లోని ఐడీఓసీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్పాయి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం

- **మంత్రి పొంగులేటి**

**హనుమకొండ, ఆగస్టు 15:(మనం ప్రతినిధి ):** పేదవాడి కడుపు నింపడం, ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవంతో సొంతింటి నీడ కల్పించడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, తదితరులతో కలిసి మంత్రి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమాన్ని ప్రభుత్వ బాధ్యతగా భావిస్తూ సన్నబియ్యం, ఉచిత విద్యుత్, ఇళ్లు, విద్య వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమం, మహిళల సాధికారత, రైతుల అభ్యున్నతి, యువతకు ఉపాధి, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి తెలిపారు.



# స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర చరిత్రలో చిరస్మరణీయం

- **పైడాకుల అశోక్**

**ములుగు, ఆగస్టు 15 మనం ప్రతినిధి:** ములుగు జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కాంగ్రెస్ పార్టీ పోషించిన పాత్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా మహాత్మాగాంధీ, జవహర్లాల్ నెహ్రూ తదితర మహానేతల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అనేక ఉద్యమాలు దేశ ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలించాయని పేర్కొన్నారు.



అఖండ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కాంగ్రెస్ పార్టీ పోరాటం కీలకమని, ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితాలను, కుటుంబాలను, ఆస్తులను త్యాగం చేసి దేశం కోసం పోరాడారని అశోక్ తెలిపారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. మహాత్మాగాంధీ చూపిన అహింసా మార్గం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశ ఐక్యత కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటం ప్రతి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని, సామాజిక న్యాయాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడమే కాకుండా, వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణే స్వాతంత్ర్య సమరయోధులకు మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు.

# బుట్టాయిగూడెంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బుట్టాయిగూడెం, ఆగస్టు 15, మనం ప్రతినిధి:** బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ప్రాంగణంలో సర్పంచ్ జడ్డి రాంబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జడ్డి రాంబాబు మాట్లాడుతూ.. ఎంతో మంది మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో యువత, విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, చిన్నప్పటి నుంచే దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించుకోవాలని పిలుపు నిచ్చారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించగా, చిన్నారులు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ముగించారు.

# త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన సర్పంచ్

**దుగ్గొండి, ఆగస్టు15 మనం ప్రతినిధి:** దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో సర్పంచ్ పొగాకు శోభారాణి వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సహకరించి, సమైక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పాల్గొన్న అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు.



# పండుగలా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రక్రియ

- **రాష్ట్రంలో కోటి 06 లక్షల రేషన్ కార్డులు, మూడు కోట్ల 60 లక్షల యూనిట్లు ఉన్నాయి**
- **మంత్రి పొన్నం ప్రభాకర్**



**సిద్దిపేట ఆగస్టు 15, (మనం ప్రతినిధి):** రేషన్ కార్డులు పంపిణీ తో రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులకు నోచుకోని లబ్ధిదారులు స్మార్ట్ కార్డులు పంపిణీ వల్ల బహుళ ప్రయోజనాలు పొందనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సిద్దిపేటలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శనివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. సంగారెడ్డి లో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని సిద్దిపేట లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ని ప్రారంభించుకున్నట్లు పేర్కొన్నారు. గతంలో కొత్తగా పెళ్లి అయినా రేషన్ కార్డులు వచ్చే పరిస్థితి లేకుండేదని ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కొత్తగా 16 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. రేషన్ కార్డులు పంపిణీ నిరంతర ప్రక్రియ అని 365 రోజులు కొనసాగుతుందని మంత్రి హామీ ఇచ్చారు. రేషన్ కార్డులతో పాటు ఒక్కొకరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మండలాల్లో, గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రక్రియ పండగ లాగ చేయాలని సర్పంచ్ లకు అధికారులకు సూచించారు. కొత్తగా రేషన్ కార్డు వచ్చిన కుటుంబాలు చాలా సంవత్సరాల తర్వాత తమకు రేషన్ కార్డులు వచ్చాయని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కోటి 6 లక్షల రేషన్ కార్డులు ఉండగా మూడు కోట్ల 60 లక్షల యూనిట్లు ఉన్నట్లు తెలిపారు. ఆర్థిక పరిస్థితి ఇబ్బంది ఉన్నప్పటికీ పాత పథకాలు కొనసాగిస్తూనే కొత్త పథకాలు అమలు చేస్తున్నా మన్నారు.

# భారీ స్కోర్ దిశగా భారత్

## హాకీ ప్రపంచ కప్.. తొలి మ్యాచ్‌లో అదరగొట్టిన భారత్



నెదర్లాండ్స్ లో జరుగుతున్న హాకీ ప్రపంచ కప్ లో భారత పురుషుల జట్టు శుభారంభం చేసింది. పూల్ డిలో వేల్స్ తో జరిగిన మ్యాచ్ లో హర్మన్ ప్రీత్ సేన 3-1 తేడాతో విజయం సాధించింది. భారత్ కు మొత్తం ఐదు పెనాల్టీ కార్నర్ లు లభించగా.. మూడింటిని గోల్స్ గా మార్చింది. తొలి క్వార్టర్ లో సంజయ్ (8వ నిమిషం) గోల్ చేయడంతో భారత్ ఖాతా తెరిచింది. తర్వాత హర్మన్ ప్రీత్ గోల్ తో (11వ నిమిషం) భారత్ మరింత ఆధిక్యంలోకి వెళ్లింది. రెండో క్వార్టర్ లో ఇరుజట్లు ఒక్క గోల్ చేయలేకపోయాయి. మూడో క్వార్టర్ లో హర్మన్ ప్రీత్ తన రెండో గోల్ (43వ నిమిషం) చేయడంతో భారత్ తిరుగులేని ఆధిక్యం సంపాదించింది. వేల్స్ తరఫున 56వ నిమిషంలో సామ్ వెల్ష్ గోల్ చేశాడు. ఆగస్టు 17న ఇంగ్లాండ్ తో భారత్ తలపడనుంది.



గాలే వేదికగా శ్రీలంకతో తొలి టెస్టును భారత్ ఘనంగా ఆరంభించింది. మొదటి రోజు ఆటలో ఆతిథ్య జట్టుపై టీమిండియా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 73 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 288 పరుగుల భారీ స్కోర్ సాధించింది.

యువ బ్యాటర్ దేవ్ దత్ పడిక్కల్ అద్భుత సెంచరీతో చెలరేగాడు. పడిక్కల్ 131 పరుగులతో తన బ్యాటింగ్ ను కొనసాగిస్తున్నాడు. అతడితో పాటు రిషబ్ పంత్(31) క్రీజులో ఉన్నాడు. కాగా టాస్ గెలిచి బ్యాటింగ్ కు దిగన భారత్ కు ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (32), రాహుల్ మంచి ఆరంభాన్ని ఇచ్చారు.

అయితే యశస్వి దురదృష్టవశాత్తూ రనౌటయ్యాడు. అదేవిధంగా సెంచరీ దిశగా దూసుకుపోతున్న రాహుల్(77) కండరాలు పట్టేయడంతో రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరగాల్సి వచ్చింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శుబ్ మన్ గిల్ కేవలం 16 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. లంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య ఒక్కడే వికెట్ పడగొట్టాడు.



## బంగ్లాతో టెస్టు.. రెండో ఇన్నింగ్స్‌లోనూ ఆస్ట్రేలియాకు కష్టాలే





సొంత మైదానంలో బంగ్లాదేశ్ను కట్టడి చేద్దామని భావించిన ఆస్ట్రేలియా చివరికి కష్టాల్లో పడింది. మొదటి ఇన్నింగ్స్లో 198 పరుగులకే కుప్పకూలిన ఆ జట్టు.. బౌలింగ్లోనూ విఫలమై నిరాశపరిచింది. తన్జిద్ హసన్ (101) సెంచరీ, నజ్ముల్ షాంటో (84), మెహిదీ హసన్ మిరాజ్ (65) అర్ధశతకాలు సాధించడంతో బంగ్లా తొలి ఇన్నింగ్స్లో 426 పరుగులు చేసింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ రెండో ఇన్నింగ్స్ స్కోరు 161/4. ఇంకా 67 పరుగులు వెనుకబడే ఉంది. ప్రస్తుతం క్రీజ్లో కామెరూన్ గ్రీన్ (43₹), అలెక్స్ కేరీ (19₹) ఉన్నారు.

బంగ్లాదేశ్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఆస్ట్రేలియా బ్యాటర్లు ఇబ్బంది పడ్డారు. 228 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్సు ప్రారంభించిన ఆస్ట్రేలియా అప్పుడే నాలుగు వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. జేక్ వెదర్లాండ్ (0) డకౌట్ కాగా.. ట్రావిస్ హెడ్ (17), మార్నస్ లబుషేన్ (31), స్టీవ్ స్మిత్ (44) పరుగులు చేశారు. హసన్ మహ్మూద్ 2.. తైజుల్ ఇస్లామ్, మెహిదీ చెరో వికెట్ తీశారు.

ఓవర్నైట్ 351/6 స్కోరుతో మూడో రోజు ఆటను ప్రారంభించిన బంగ్లా 400 పరుగులు దాటడంలో మెహిదీ హసన్ కీలక పాత్ర పోషించాడు. ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్ వుడ్ (6/89) కాస్త ప్రభావం చూపించాడు. బంగ్లాపై ఫైఫర్ తీసిన తొలి ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్గా ఘనత సాధించాడు. ఆసీస్ తరఫున 300 అంతకంటే ఎక్కువ వికెట్లు తీసిన తొమ్మిదో బౌలర్గానూ హేజిల్వుడ్ నిలిచాడు. ప్రస్తుతం అతడి ఖాతాలో 301 వికెట్లు ఉన్నాయి.

## చరిత్ర సృష్టించిన దేవ్ దత్ పడిక్కల్..

### తొలి భారత క్రికెటర్‌గా

గాలే వేదికగా శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో భారత యువ బ్యాటర్ దేవ్ దత్ పడిక్కల్ సూపర్ సెంచరీతో చెలరేగాడు. కేవలం 134 బంతుల్లో తన తొలి అంతర్జాతీయ సెంచరీ మార్క్ ను పడిక్కల్ అందుకున్నాడు. ఈ క్రమంలో పడిక్కల్ అరుదైన ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు. ఆగస్టు 15 (స్వాతంత్ర్య దినోత్సవం) నాడు టెస్ట్ సెంచరీ సాధించిన తొలి భారత బ్యాటర్ గా అతడు చరిత్ర సృష్టించాడు.

పడిక్కల్ కంటే ముందు భారత తరఫున ఏ బ్యాటర్ కూడా ఇండిపెండెన్స్ డే రోజు టెస్టుల్లో మూడంకెల స్కోర్ ను అందుకోలేదు. గతంలో విరాట్ కోహ్లి వెస్టిండీస్ పై ఆగస్టు 15న వన్డే సెంచరీ చేయగా.. టెస్టు సెంచరీ చేసింది మాత్రం పడిక్కలే కావడం గమనార్హం. అదేవిధంగా 21వ శతాబ్దంలో టీమిండియా తరఫున మూడో స్థానంలో బ్యాటింగ్ కు వచ్చి టెస్ట్ సెంచరీ బాదిన రెండో ప్లేయర్ గా పడిక్కల్ రికార్డులెక్కాడు.

పడిక్కల్ కంటే ముందు సౌరవ్ గంగూలీ మాత్రమే ఈ ఘనత సాధించాడు. ఓవరాల్ గా భారత్ తరఫున నెంబర్ 3 పొజిషన్ లో టెస్ట్ సెంచరీ సాధించిన ఎడమ చేతి వాటం బ్యాటర్ గా సలీమ్ దురానీ, బాపూ నాడ్కర్ణి, అజిత్ వాడేకర్, ఏక్ నాథ్ సోల్కర్, సురీందర్ అమర్ నాథ్, వినోద్ కాంబ్లీ పడిక్కల్ చేరాడు.

## ముంబై వీధుల్లో శ్రీలీల..



హిట్స్, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస ఆఫర్లతో బిజీగా ఉన్న డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల.. టాలీవుడ్ తో పాటు బాలీవుడ్ లో కూడా తన జోరు పెంచుతోంది. ఇప్పటికే ఈ హీరోయిన్ బాలీవుడ్ లో ఓ భారీ రొమాంటిక్ మ్యూజికల్ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలసిందే. కార్తీక్ ఆర్యన్ హీరోగా, ప్రముఖ దర్శకుడు అనురాగ్ బసు తెరకెక్కిస్తున్న ఈ సినిమా కొన్ని కారణాల చేత చాలా కాలంగా వాయిదాలు పడుతూ వచ్చింది. ఇప్పుడు మళ్లీ ఈ ప్రాజెక్ట్ పట్టాలు ఎక్కినట్లు బాలీవుడ్ వర్గాల నుంచి సమచారాం. అంతే కాకుండా.. శ్రీలీల ప్రస్తుతం ముంబైలో జరుగుతున్న ఈ మూవీ షెడ్యూల్లో పాల్గొంటూ తన సన్నివేశాలను పూర్తి చేసుకుంటుందట.

ఇప్పుడు జరుగుతున్న తాజా షెడ్యూల్ లో శ్రీలీలకు సంబంధించిన కీలక భాగాలను చిత్రీకరిస్తున్నారట టీమ్. కాగా.. టీ-సిరీస్ బ్యానర్ పై భూషణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ మోస్ట్ అవైటెడ్ మల్టీ-స్టారర్ రొమాంటిక్ మ్యూజికల్ థ్రిల్లర్ చిత్రాన్ని 2027 జనవరి 26న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఇందులో కార్తీక్ ఆర్యన్, శ్రీలీలతో పాటు సైఫ్ అలీఖాన్, వరుణ్ ధావన్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవం.. నాకు పండగలాంటిది: రకుల్



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆర్మీ కుటుంబంలో జన్మించిన తనకు ఆగస్టు 15 అంటే ఎనలేని అభిమానమని తెలిపారు. రకుల్ తండ్రి కుల్విందర్ సింగ్.. భారత సైన్యంలో కల్నల్ గా విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందారు. ఆయన బదిలీల కారణంగా రకుల్ బాల్యమంతా బోర్డర్ ఏరియాల్లో, ఆర్మీ వాతావరణంలోనే గడిచింది. ''ఆర్మీ కుటుంబంలో పుట్టిన నాకు స్వాతంత్ర్య దినోత్సవం అంటే సాధారణ సెలవురోజు కాదు.. అదో పెద్ద పండగ. నేను దిల్లీలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్లో చదువుకున్నాను. ఆగస్టు 15న.. మా పాఠశాలలో జరిగిన వేడుకలు నా జీవితంలో అత్యుత్తమ జ్ఞాపకాలుగా నిలిచిపోయాయి. పాఠశాల రోజుల్లో దేశభక్తి గీతాల పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొనేదాన్ని. దేశం కోసం పాటలు పాడడం ఎంతో గర్వంగా అనిపించేది '' అని రకుల్ ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. రకుల్ సినిమాల విషయానికొస్తే.. దర్శకుడు నితేశ్ తివారీ భారీ బడ్జెట్తో తెరకెక్కిస్తోన్న 'రామాయణ' చిత్రంలో ఓ పాత్ర పోషిస్తున్నారు. ఇందులో ఆమె 'శూర్పణఖ'గా కనిపించనున్నారు.

## రక్తచరిత్ర రాయనున్న 'ఫౌజీ'..

### కొత్త పోస్టర్ తో ప్రభాస్ అరాచకం..!

పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న పీరియడ్ వార్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ' రిలీజ్ డేట్ ఇప్పటికే ఫిక్స్ అయింది. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని డిసెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

అయితే, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో విపరీతంగా ఆకట్టుకుంటోంది. గాంధీజీ వేషధారణలో ఉన్న ఒక వృద్ధుడు ఛార్మినార్ వైపు నడుస్తుండగా, రక్తపు మరకల దుస్తుల్లో రెండు చేతుల్లో పిస్టల్స్ పట్టుకుని ఉన్న ప్రభాస్ లుక్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది.




ఈ పోస్టర్ లో ప్రభాస్ ముఖాన్ని చూపించకుండా సస్పెన్స్ క్రియేట్ చేయడం విశేషం. థియేటర్లలోనే ఆ అసలైన యాక్షన్ విస్ఫోటనాన్ని ప్రేక్షకులకు అందించాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోంది.

ఈ చిత్రంలో ఇమాన్వి హీరోయిన్ గా నటిస్తుండగా, అనుపమ్ ఖేర్, జయప్రద, మిథున్ చక్రవర్తి, చైత్ర జె. ఆచార్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్న ఈ పవర్ ఫుల్ డ్రామా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టిస్తుందని ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## రుక్మిణి వసంత్ గ్లామరస్ లుక్..

### ఎల్లో డ్రెస్ లో అదరగొట్టేసింది

మోస్ట్ బ్యూటిఫుల్ నటి రుక్మిణి వసంత్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. 'సప్త సాగరాలు దాటి' చిత్రంతో మంచి విజయాన్ని అందుకోవడంతో పాటు ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది. ప్రస్తుతం వరుస సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంటూ జెట్ స్పీడ్ లో తన కెరీర్ ను ముందుకు సాగిస్తోంది. రుక్మిణి తాజాగా 'టాక్సిక్' చిత్రంలో నటించింది. ఈ మూవీ ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొంటూ రుక్మిణి ఎంతో బిజీగా ఉంది. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్ హీరోగా రూపొందుతున్న 'డ్రాగన్' చిత్రంలో ఈ బ్యూటీ హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే రామ్ చరణ్, సుకుమార్ కాంబినేషన్ లో తెరకెక్కనున్న సినిమాలోనూ రుక్మిణిని హీరోయిన్ గా తీసుకునే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు ఓ వార్త వైరల్ అవుతోంది.

ఇదిలా ఉంటే.. ఇప్పటివరకు సినిమాల్లో పెద్దగా అందాల ఆరబోతకు ప్రాధాన్యత ఇవ్వని రుక్మిణి, సోషల్ మీడియాలోనూ గ్లామర్ ట్రీట్ తో తరచూ సందడి చేయడం లేదు. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోల్లో రుక్మిణి ఎల్లో కలర్ స్లీవ్ లెస్ డ్రెస్ లో కనిపించింది. దానికి తగిన చున్నీని ధరించి, కురులను అందంగా మొహం, భుజంపై పడేలా స్టైల్ చేసుకుంది. ఇయర్ రింగ్స్ తో పాటు చేతివేళ్లకు ఉంగరాలు ధరించి, చిరునవ్వులు చిందిస్తూ ఫోటోలకు స్టిల్స్ ఇచ్చింది. ఎల్లో డ్రెస్ లో రుక్మిణి వసంత్ చాలా సింపుల్ గా, సూపర్ క్యూట్ లుక్ లో కనిపించడంతో ఈ ఫోటోలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఆమెకు సంబంధించిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

## రెండేళ్ల క్రితం మొదలైన సినిమాకు మోక్షం

మెగా హీరోలు చిరంజీవి, పవన్, రామ్ చరణ్, వరుణ్ తేజ్ చాన్నాళ్ల తర్వాత రీసెంట్ టైంలో హిట్స్ కొట్టారు. మిగిలిన వాళ్లలో సాయితేజ్, వైష్ణవ్ తేజ్ తదితరులు సక్సెస్ అందుకోవాల్సి ఉంది. వీళ్లలో వైష్ణవ్ పూర్తిగా యాక్టింగ్ పక్కనబెట్టేయగా సాయితేజ్ మాత్రం గత రెండేళ్లుగా 'సంబరాల ఏటిగట్టు' మూవీ చేస్తున్నాడు. ఇదొకటి ఉందనే సంగతే జనాలు మర్చిపోయారు. అంతలా ఆలస్యమవుతూ వస్తోంది. అలాంటిది ఇప్పుడు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దీని రిలీజ్ డేట్ ప్రకటించారు.

వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న 'సంబరాల ఏటిగట్టు' థియేటర్లలో రిలీజ్ కానుందని పోస్టర్ వదిలారు. ఇప్పటికే సంక్రాంతి బరిలో వెంకటేష్-అనిల్ రావిపూడి, శర్వానంద్ 'జార్జ్ క్రిష్' చిత్రాలు రానున్నాయని అధికారికంగా వెల్లడించారు. చిరంజీవి-బాబీ ప్రాజెక్ట్ కూడా సంక్రాంతికే వచ్చే అవకాశముంది. మరి మామయ్య చిరు మూవీ ఒకవేళ వస్తే.. సాయిధరమ్ తేజ్ ఏమైనా తప్పుకొంటాడా? లేదంటే కలిసి పోటీపడతాడా అనేది చూడాలి?




రెండేళ్లుగా సెట్స్ పైనే ఉన్న ఈ సినిమాకు రోహిత్ కేపీ అనే కుర్రాడు దర్శకుడు. ఇదే ఇతడికి తొలి సినిమా. 'హనుమాన్' నిర్మించిన నిరంజన్ రెడ్డి నిర్మాత. గతంలో రిలీజ్ చేసిన గ్లింప్స్ బట్టి చూస్తే ఇదో పీరియాడిక్ యాక్షన్ డ్రామా. పాన్ ఇండియా రిలీజ్ చేయనున్నారు. అయితే సాయిధరమ్ తేజ్ కి తెలుగులోనే ఓ మాదిరి మార్కెట్ ఉంది. మరి పాన్ ఇండియాలో ఈ మూవీ ఏ మేరకు వర్కౌట్ అవుతుందనేది చూడాలి?

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No:19, IDA Balanagar, Medchal-Malkajgiri Dist, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.